ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74603
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

అంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు. 27-00	28-00	36-00
అర్ధ సంవత్సరానికి	రు. 14-00	15-00	19-00
మూడు నెలలకు	రు. 7-00	8-00	10-00

అంధ్రభూమి ప్రకటన రేట్లు

కాంబుయల్ 49 అం॥ వరకు కాలం అం॥	రు	4-00
కంటాక్టు 100 అం॥ 12 నెలలకు	,,	3-00
కంపెనీ. టెండరు కోర్టునోటీసులు	,,	6-00
కంపెనీ అర్ధశోపన్యాసాలు	,,	4-00

సంపుటి 4 : సంచిక 225 * సికింద్రాబాద్ 19-5-1964 మంగళవారం * 4 పేజీలు : 7 నయాపైసలు

వారం రోజులలో మంత్రివర్గ విస్తరణ: బ్రహ్మానందరెడ్డి ప్రకటన

కొత్త సభ్యుల పేర్లను, సంఖ్యను వెల్లడించడానికి నిరాకరణ

వి.బి.రాజు, తిమ్మారెడ్డి, రామస్వామి గార్లకు స్థానం లభించే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు. మే 18

ఒక వారం రోజులలో మరికొందరు మంత్రులను చేర్చుకొనునున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

రాష్ట్రమంత్రివర్గ విస్తరణ గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తోనూ, ఇతర అగ్రనాయకులతోనూ చర్చలు జరిపినట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

బొంబాయి ఎ. ఐ. సి. సి. సభలో పాల్గొని ముఖ్యమంత్రి నేటి ఉదయం రాజధానికి తిరిగి వచ్చారు.

'ఆశ్చర్యం కలగదు'

కొత్తగా ఎంతమంది మంత్రులను చేర్చుకున్నారనే విషయమైగాని ఎవరెవరిని నియమిస్తారనే విషయమైగాని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పలేదు. అయితే "కొత్త మంత్రుల పేర్లు పత్రికలవారికి ఆశ్చర్యం కలిగించవు" అని ఆయన అన్నారు.

మే 24వ తేదీన కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం జరుగవచ్చునని ముఖ్యమంత్రి సూచనగా తెలియజేసారు.

మంత్రివర్గ విస్తరణ జరిగేటప్పుడు మంత్రిత్వ శాఖల పునర్విభజన కూడా సంభవమని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. ముఖ్యమైన కొన్నిమంత్రిత్వ శాఖలభారాన్ని వదల్చుకోవాలని అనుకుంటున్నట్టు ఆయన చెప్పారు. ఇతర మంత్రిత్వశాఖలకు సంబంధించినమార్పులు కూడా జరుగుతాయి. అయితే అవి అంత తీవ్రమైన మార్పులుగా ఉండవు అని ఆయన వివరించారు.

శ్రీ వి. బి. రాజుగారికి, శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారికి, శ్రీ తోట రామస్వామిగారికి మంత్రిపదవులు లభించవచ్చునని కొంతకాలంగా అనుకోవడం జరుగుతున్నది. వీరు ముగ్గురిని మంత్రివర్గంలోకి చేర్చుకోవడం అత్యంతసంభవమని విశ్వసనీయ వర్గాలవారి ద్వారా తెలియవచ్చింది.

తాను, మరికొందరు సీనియర్ మంత్రులు వివిధ జిల్లాలలో పర్యటించి ప్రజల కష్టసుఖాలను స్వయంగా తెలుసుకొనునున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. మంత్రులు స్వయంగా ప్రజలను కలుసు[illegible] అప్పటికప్పుడు పరిష్కార చర్యలు గైకొంటారు. అధికారయంత్రాంగంలో విపరీతమైన జాప్యం జరుగుతుండటం మొదలైన కడగండ్లను మంత్రులకు ప్రజలు చెప్పుకోవచ్చు. పరిపాలనలో న్యాయం జరిగేటట్టు చూడటానికి తాము ఇలా పర్యటనలు చేయదలచినట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేసారు.

ఆగస్టు, సెప్టెంబరు నెలలలో తమకు కొంత తీరిక ఉంటుందనీ, అందువల్ల ఈ రెండు నెలల్లోనూ అన్ని జిల్లాలను పర్యటించగలమని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఆగస్టు, సెప్టెంబరు నెలలనాటికి శాసనసభ వర్షాకాల సమావేశాలుకూడా పూర్తి కావడంవల్ల మంత్రులకు తీరిక చిక్కుతుంది. రైతులకు గూడా పనులు తక్కువగా ఉండే కాలం కావడంవల్ల మంత్రులను కలుసుకోవడానికి వ్యవధి ఉంటుంది.

సత్యాగ్రహ విరమణ

అఖిల వస్త్ర కార్యాచరణసంఘంశిక్షిత సత్యాగ్రహాన్ని విరమించడంపట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తపరిచారు. లాజకీయ ఉద్దేశాలతో ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని ప్రోత్సహించనందుకు ఆయన ప్రజలను అభినందించారు. శిక్షిత సత్యాగ్రహం విషయంలో ఓర్పుగా వ్యవహరించినందుకు ఆయన పత్రికలకు కృతజ్ఞత తెలిపారు.

ఆహార ధరలకు సంబంధించిన అన్ని విషయాలను కూలంకషంగా చర్చించడానికిగాను మండల ప్రాతిపదికపై మంత్రుల స్థాయి చర్చలు జరగాలని తాను గావించిన సూచనను కేంద్ర ఆహార మంత్రి అంగీకరించినందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షం వ్యక్తపరిచారు. దక్షిణాది రాష్ట్రాల ఆహార మంత్రుల సమావేశం జూన్ 4,5 తేదీలలో బెంగుళూరులో జరుగుతుంది. ధరల సమస్యను సాచివేత ధోరణిలో పరిశీలించి ప్రయోజనం లేదని. సమగ్రంగా ఒకే సారి పరిష్కరించడం అవసరమని ఆయన అన్నారు.

ఢిబర్ కమిటీ నివేదికపై చర్చలలో సిద్ధాంతాలకు అనవసర ప్రాధాన్యం

శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్య

(ఆంధ్రభూమి వార్తినిధి)

హైదరాబాద్, మే 18

బొంబాయి ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఢిబర్ కమిటీ నివేదికపై సాగిన చర్చ సరళిపట్ల ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు అసంతృప్తి వెలిబుచ్చారు.

వర్షజల రైతందిన సమస్యలను పరిష్కరించడం ఎలాగనే విషయాన్ని వదలి పెట్టి, సిద్ధాంతాలకు చాలా ప్రాధాన్యం చూపెట్టారని శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికావార్తాప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

రక్షణమంత్రి చవాన్ లండన్ చేరిక

లండన్, మే 18

భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ బొంబాయినుండి నిన్న ఇక్కడికి రాగానే విమానాశ్రయంవద్ద లండన్‌లోని భారత హైకమిషనర్ డాక్టర్ జీవరాజ్ మెహతా స్వాగతం చెప్పారు.

రేపటిరోజున శ్రీ చవాన్ ఇక్కడి నుండి విమానంలో బయలుదేరి వాషింగ్టన్ వెళ్ళి అక్కడి అమెరికాప్రభుత్వాది కారులతో భారతదేశానికి అందజేసే రక్షణస హాయాన్నిగురించిచర్చలు జరుపుతారు.

పెద్దసుంకిలివద్ద బస్సు బోల్తాపడి 12 మంది దుర్మరణం

హైదరాబాద్, మే 17

నేటిఉదయం శ్రీకాకుళానికి దాదాపు 20 మైళ్ళదూరంలో ఉన్న పెద్దసుంకిలివద్ద సంభవించిన బస్సు ప్రమాదవల్ల 12మంది మృతిచెందారని నేడు ఇక్కడికిచేరిన అధికారప్రమాణాలు తెలుపుతూంది.

ప్రైవేటు రవాణా సంస్థకు చెందిన బస్సు చెట్టుకుడికొని బోల్తాపడినవెంటనే అరుగురుఅప్పటికప్పుడే మరణించారు గాయపడిన 36 మంది వ్యక్తులలో అరుగురు హాస్పిటల్‌లో మరణించారు బస్సు శ్రీకాకుళంనుండి బ్రతికివెడుతూండగా ఈ ప్రమాదం తటస్థించింది.

ఎ. ఐ. సి. సి. సభలపై లక్షపదాల మేరకు టెలిగ్రాములు

బొంబాయి, మే 18

మూడురోజులపాటు జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశాల కాలంలో షణ్ముఖానందహాలువద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెలిగ్రాఫ్ ఆఫీసు, సుమారు లక్ష పదాలతో కూడిన టెలిగ్రాములను పంపించింది ఢిల్లీ, మదరాసు, కలకత్తాలతో యీ కార్యాలయానికి సరాసరి టెలిప్రింటర్ లింకులను ఏర్పాటు చేశారు.

విదేశాలకు కేబుల్‌లను పంపించే బాధ్యతలను కూడా ఏర్పాటు చేశారు. 5 వేల పదాలతోకూడిన టెలిగ్రాములను విదేశాలకు పంపించింది

దేశంలోని వివిధ ప్రాంతాలకు టెలిఫోన్ కనెక్షన్లు సులభంగా లభించటానికిగాను మరి ఇరవైమంది టెలిఫోన్ ఆపరేటర్లు ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేసింది.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీపురాణ్ సింగ్ ఎన్నిక

కార్యదర్శిగా శ్రీ కె.వి. రెడ్డి: శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన

బొంబాయి, మే 18

భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీపురాణ్ సింగ్ ఆజాద్ ఎన్నికయినట్లు కేంద్ర యువజన సలహా సంఘం అధ్యక్షురాలు శ్రీమతిఇందిరాగాంధీ ప్రకటించారు.

ఇటీవల ఢిల్లీలో సమావేశమైన యువజన కాంగ్రెస్ జాతీయమండలిలో అత్యధిక సంఖ్యాకులు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరచడం వలన ఆమె ఈ ప్రకటనచేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ కె.వి. రెడ్డి యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులయినట్లు శ్రీ ఆజాద్ మరో ప్రకటనలో తెలిపారు.

రాజేంద్రప్రసాద్ స్మారక చిహ్నంగా హాలు నిర్మాణం

బొంబాయి, మే 18

డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్మారక చిహ్నంగా బొంబాయి నగరంలో ఒక హాలును నిర్మించాలని స్థానిక భోజపురి సమాజం నిర్ణయించింది.

కేంద్ర రవాణాశాఖ మాజీ మంత్రి శ్రీ జగజీవన్ రాం గౌరవార్థం నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన సన్మానసభలో భోజపురి సమాజం కార్యనిర్వాహకులు పై విషయం వెల్లడించారు.

హైదరాబాద్, మద్రాసు మధ్య కొత్త రహదారి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మే 18

హైదరాబాద్ మద్రాసు. మధ్య కొత్తరహదారిని ప్రారంభించనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ఒంగోలు అద్దంకి, నరెకల్, నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాద్ మద్రాసు మధ్యకొత్తరహదారి వేయనున్నట్టు ముఖ్యమంత్రి తెలియజేసారు. కొత్త రహదారివల్ల రెండు నగరాల మధ్య దూరం 50 మైళ్లు తగ్గుతుంది కొత్తరహదారిమార్గంవాడుకోయోగ్యం కావడానికిగానున్న నరెకల్ వినుకొండ నరసరావుపేట రోడ్డు అంక్షన్‌ల మధ్య 12 మైళ్ళ మేర రోడ్డును వెడల్పుచేయవలసి ఉంటుంది. కొన్నిచోట్ల చిన్న వంతెనలను కూడా నిర్మించవలసి ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రధాని నెహ్రూ ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, మే 18

ఎ. ఐ. సి. సి. సమావేశాలకు హాజరైన ప్రధాని నెహ్రూ నేడు న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు.

శ్రీ పి. వి. జి. రాజును చూసిరావడానికి ముఖ్యమంత్రి పయనం

(ఆంధ్రభూమి విలేఖరి)

హైదరాబాద్, మే 18

కారుప్రమాదంలో గాయాలు తగిలిన ఫలితంగా, స్పృహ కోల్పోయి చండీగఢ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్రవిద్యాశాఖమంత్రి శ్రీ పి.వి.జి. రాజును చూసేనిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రేపు ఇక్కడనుండి బయలుదేరి ఢిల్లీ మీదుగా చండీగఢ్ వెడుతున్నారు.

శ్రీ రాజుకు చికిత్స విషయమై దేశంలోని ప్రముఖ వైద్యులనందరినీ సంప్రతిస్తున్నారని శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా ప్రతినిధులతో అన్నారు. విదేశ నిపుణుల సహాయం కోరడం అవసరం కాగలదా అనే విషయమై శ్రీ రాజుకు చికిత్సచేస్తున్న డాక్టర్లను తాను అడగదలచినట్టు కూడా ముఖ్యమంత్రి తెలిపారు.

అవసరమైతే, విదేశనిపుణుని సంప్రతించడానికి అవసరమైన చర్యలు గైకొనే విషయంలో ప్రభుత్వం వెనుకాడబోదని ఆయిన అన్నారు.

శ్రీ రాజు అనారోగ్య పరిస్థితిదృష్ట్యా విద్యాశాఖ వ్యవహారాల నిర్వహణకు తాను కొన్ని ఎర్పాట్లు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈనెల 22 వ తేదీ నగరానికి తిరిగి వస్తారు.

రైల్ క్రాసింగ్‌వద్ద ట్రైయిన్ ఎద్దులబండిని ఢీకొన్న సంఘటనలో ఇద్దరుగ్గురి మరణం

హైదరాబాద్ మే 18

నిన్న సాయంత్రం హైదరాబాద్ నుండి బయలుదేరిన మన్మాడ్ వెళ్ళే గోదావరీలోయ ఎక్స్‌ప్రెస్, పూర్ణామన్మాడ్ మీటర్ గేజ్ సెక్షన్‌లోని మార్కాడ్ - చిక్లాన్వా స్టేషన్‌ల మధ్య ఒక లెవెల్ క్రాసింగ్ వద్ద నేటి ఉదయం ఒక ఎద్దుల బండితో ఢీకొనగా ముగ్గురు వ్యక్తులు వెంటనే మరణించారు. మరిముగ్గురికి గాయాలు తగిలాయి.

హైదరాబాద్‌కు 800 మైళ్ళ దూరంలో యీ ప్రమాదం జరిగింది

ఎద్దులబండిలో ప్రయాణం చేస్తున్న వారిలో ముగ్గురు మరణించారని మరి ముగ్గురికి గాయాలు తగిలాయని ఎద్దులబండి ముక్కలు ముక్కలైందని, సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ నేటి ఉదయం జారీచేసిన ఒక ప్రకటనలో తెలియచేశారు. గాయాలు తగిలిన వారికి వెంటనే ప్రథమ చికిత్స చేశారు

గాయాలు తగిలిన వ్యక్తులలో సహా ఒక అరగంట అలస్యంగా బైలైన ముందుకు సాగిపోయింది. గాయాలు తగిలినవారికి పొరంగాబాద్‌లో చికిత్స చేస్తారు.

పత్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నారు.

శ్రీ పి. వి. జి. రాజుపై స్పృహానిధి

ఆందోళనకు ఆస్కారంలేదని వైద్యుల ప్రకటన

చండీగఢ్, మే 18

శ్రీ పి. వి. జి. రాజు ఇంకా స్పృహలోకి రాలేదని ఇక్కడ నేటి ఉదయం విడుదలైన వైద్య ప్రకటన పేర్కొంటున్నది.

ఉష్ణోగ్రత, నాడి, శ్వాస, రక్తపోటులన్నీ సంతృప్తికరమైన స్థాయిలో ఉన్నవనీ ఆందోళనకు కారణం లేదనీ ఆయన సంతృప్తికరంగా కొలుకొంటున్నారని ఆ ప్రకటన తెలుపుతున్నది.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగు కైరాన్ నేటి ఉదయం అస్పత్రికి వెళ్ళి, శ్రీ రాజు ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసారు.

నేపాల్‌రాజు మహేంద్ర న్యూఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, మే 17

నేపాల్ రాజు మహేంద్ర ఖాట్మండు నుండి నేడిక్కడికి వచ్చారు. విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమేనన్ ఆయనకు స్వాగతమిచ్చారు.

ధరల పెరుగుదలకు నిరసనగా మే 20 న పశ్చిమబెంగాల్ లోపమ్మె

కలకత్తా, మే 18

జీవితావసర వస్తువులధరలు అదుపు లేకుండా విపరీతంగా పెరిగిపోవడంవల్ల నగరంలోను పరిసరాలలోనూ రాజకీయ పార్టీలన్నీ సమైక్యంగా హెచ్చరించడంవల్ల నిరసనగా ఈ నెల 20 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సార్వత్రికసమ్మె జరపాలని కమ్యూనిస్టు పార్టీతోసహా పశ్చిమ బెంగాల్‌లోని ఏడు పార్టీలు పిలుపునిచ్చాయి.

కైరా ఇంజనీరింగ్ కార్మికుల విధానాన్ని పరిష్కరించడానికి వత్తిడితీసుకురావడం కూడా హర్తాల్ ఆశయమని ఏడు పార్టీలూ నేడు సంయుక్తంగా జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నాయి

బొంబాయి ఏ. ఐ. సి. సి సమావేశంముందు కార్మికుల ప్రదర్శనలు

బొంబాయి, మే 17

భారతీయ మజ్దూర్ సంఘానికి అనుబంధంగా ఉన్న వివిధ కార్మిక సంఘాలకు చెందిన 500 మంది కార్మికులు నిన్న కాంగర్ మైదానం నుండి కాంగ్రెస్ సమావేశాలు జరుగుతున్నషణ్ముఖానంద హాల్ వద్ద ఊరేగింపుగా వెళ్ళి, ఆకర్షక ప్రదర్శనలు జరిపారు. మన్మథాపేట హాలుకు కొంతదూరాన్న వారిని పోలీసులు ఆపివేశారు. వారు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకోవాలని కోరారు. కానీ ఆయనకు నిన్న వీలులేకపోయింది. శ్రీ కామరాజ్ వారిని నేడు కలుసుకోగలరని ప్రకటించడంతో, వారు ఆయనకు ఒక మెమొరాండాన్ని సమర్పించారు. కార్మికుల వేతనాలపై ఒక జాతీయ విధానాన్ని రూపొందించాలనీ. జీవనవ్యయ మార్పిడిని సవరించాలనీ, వారు తమ మెమొరాండంలో కోరారు.

ప్రాంతీయ భేదాలకు తావు ఇవ్వరాదు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఉద్బోధ

బొంబాయి, మే 18

ఉత్తరభారతం అభివృద్ధి చెందడమన్నదే దక్షిణాది పురోభివృద్ధితోముడిపడి ఉంటుందని, అందువల్ల ఏ ఒక్క ప్రాంతం కూడా రెండవ ప్రాంతంలో సంబంధం లేకుండా అభివృద్ధి సాధించడం అసాధ్యమని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నిన్న ఇక్కడ అన్నారు.

శ్రీ కామరాజ్, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం ఇరువురి గౌరవార్థం షణ్ముఖానంద్ లలితకళా సంగీత సభ, బొంబాయి తమిళ సంఘం సంయుక్తంగా ఏర్పాటు చేసిన విందులో మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు పై విధంగా అన్నారు.

దేశ సమైక్యతను కాపాడవలసిన ప్రాముఖ్యాన్ని వక్కాణిస్తూ, అభివృద్ధి సాధనకు సమైక్యత ముఖ్యావసరమని శ్రీ కామరాజ్ అన్నారు.

బొంబాయిలో స్థిరపడ్డ తమిళులు స్థానిక పరిస్థితులకు అలవాటుపడి, స్థానిక ప్రజలతో కలసిపోయినందుకు ఆయన వారిని అభినందించారు.

స్థానిక ప్రజలతో కలసిపోవడం ముఖ్యావసరమని వారికి శ్రీ భక్తవత్సలం సలహా ఇస్తూ, మద్రాసులోని గుజరాతీలు అదే తమ స్వస్థలంగా భావిస్తున్నారని అన్నారు.

ఈ విందుకు హాజరైన వారిలో బొంబాయి మేయర్ డాక్టర్ జి.పి. దివ్గి, బొంబాయి పి.సి.సి అధ్యక్షుడు శ్రీ బి.ఎ. భిమజీ. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ ఉన్నారు.

శిఖరాగ్రసభ ఏర్పాటుకు మలేసియా షరతులు

కౌలాలంపూర్, మే 18

ఇండొనీషియా, ఫిలిప్పైన్స్‌లతో శిఖరాగ్రసభ ఏర్పాటుకు నిర్ణయం గైకొనేముందే షరతులను రూపొందించుకోవాలని మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ నిన్న ఇక్కడ అన్నారు.

బోర్నియోనుండి ఇండొనీషియా సేనలను ఉపసంహరించుకోవాలనేది మలేసియా విధించే షరతులలో ఒకటి.

సమస్యను పరిష్కరించుకోవాలని అన్ని పక్షాలూ హృదయపూర్వకంగా ఆకాంక్షించాలనీ లేనిపక్షంలో చర్చలు జరిపినందువల్ల ప్రయోజనంలేదనీఆయన అన్నారు.

అనధికార తీర్మానాల పరిశీలనకు ఏ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశం

కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

బొంబాయి, మే 17 (పి. టి. ఐ)

నేడిక్కడ జరిగిన ఎ. ఐ. సి. సి ఆఖరురోజు సమావేశం నేడు చర్చకు తీసుకొనవలసిన అనధికార తీర్మానాలను (ముఖ్యంగా కామరాజ్ పథకం అమలుకు సంబంధించినవి) పరిశీలించడానికై ఎ. ఐ. సి. సి. ప్రత్యేకసమావేశం ఏర్పాటుచేయ సంకల్పించింది.

కాంగ్రెస్ అధ్యక్షుడు, అనధికార తీర్మానాలను వర్కింగ్ కమిటీకి నివేదించడానికై నిశ్చయించగా శ్రీ మిశ్రా నాయకత్వాన పెక్కుమంది సభ్యులు దానికి వ్యతిరేకించినమీదట, అనధికార తీర్మానాలను చర్చించడానికి ప్రత్యేకసమావేశం ఏర్పాటు చేయమని సభ్యులుకోరితే దానిని పరిశీలించడానికి తాము సంసిద్ధమేనని శ్రీ కామరాజ్ ప్రకటించారు.

ఎ.ఐ.సి.సి. ముగింపు సమావేశం కార్యక్రమాలు నేడు ప్రారంభమైన సమయంలో కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్, సమావేశంలో ప్రజాస్వామ్యం, సోషలిజం నివేదికపై చర్చ సందర్భంగా సుమారు 40 మంది వక్తలు ఉపన్యసించవలసిఉన్నదన్నారు. సభ్యులు ఇష్టపడితే కాంగ్రెసు అధ్యక్షులు అనధికార తీర్మానాలను వర్కింగు కమిటీకి(భువనేశ్వర్ సమావేశంలో అనుసరించిన పద్ధతి) నివేదించగలరన్నారు. వెంటనే శ్రీ ఎస్. ఎస్. మిశ్రా నాయకత్వాన పెక్కుమంది సభ్యులు పద్దువద్దు అని కేకలు వేసారు.

నగర కార్పొరేషన్ ఎన్నికలకు వివిధ పార్టీల సన్నాహాలు

హైదరాబాద్, మే 17 ఎ.ఎస్.ఎస్

వచ్చేనెల 28 వ తేదీన జరగనున్న మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు నగరంలో వివిధ పార్టీలు చురుకుగా సన్నాహమవుతున్నాయి.

కార్పొరేషన్‌లో విలీయనన్నిఎక్కువ స్థానాలు సముపార్జించుకొనే నిమిత్తం మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ తన బలాన్ని పెంపొందించుకోవడానికి తీవ్రంగా కృషిచేస్తున్నది. ప్రధాన ప్రతిపక్షాలలో మజ్లిస్ ఒకటని పాఠకులకు విదితమే.

కార్పొరేషన్ గత ఎన్నికలలో 84 స్థానాలకు 19 స్థానాలను మజ్లిస్ గెలుచుకొన్నది మజ్లిస్ టికెట్ పై గత ఎన్నికలలో గెలిచినవారిలో కొంత మంది పార్టీతో తెగ త్రెంపులు చేసుకొన్నారు. వారిలో కొంత మంది ఇండిపెండెంట్ సభ్యులుగాఉంటే మరి కొందరు కాంగ్రెస్‌లో చేరారు. తత్ఫలితంగా కార్పొరేషన్‌లో ప్రస్తుతం మజ్లిస్ సభ్యులు ఆరుగురు మాత్రమే ఉన్నారు.

ముస్లింలు అధికంగాకల ప్రాంతాలలో మజ్లిస్ బలుకుబడి బాగా ఉన్నదనే వివరాన్ని ఎవరూ కాదనలేరు.

అయితే ముస్లిమేతరులపై వారికి ఒకనాడు ఉన్న ప్రభావం మాత్రం నేడు లేదు మజ్లిస్ నాయకుల పథకాలనేడు పెద్దగా ఆదరంరావడంలేదు అల్పసంఖ్యాక వర్గానికిచెందిన ముస్లిమ్‌లలో ఈ మార్పు రావడానికి ఎన్నోకారణాలు ఉన్నాయి. ముస్లింలకు ఉపాధి కల్పించే నిమిత్తం అధికార పక్షమైన కాంగ్రెస్ పార్టీ సమగ్రచర్యలు రూపొందించడమే కాక ముస్లిం ప్రతినిధులను మరో ప్రక్క ప్రోత్సహించింది. రాష్ట్రమంత్రి వర్గంలో హోంమంత్రిని మీర్ అహ్మద్ అలీఖాన్‌కు అప్పగించారు. ఉర్దూభాష పొన్నత్యాన్ని పెంపొందించే నిమిత్తం అంజుమన్ తరఖ్-ఇ-ఉర్దూలో సంప్రతిస్తూ ప్రభుత్వం చర్యలు గైకొంటున్నది. ముస్లిమ్‌లలో లోగడ వెలకొన్న భయాందోళనలు తొలగించడానికి ప్రభుత్వం గైకొన్న చర్యలలో ఇవి కొన్ని మాత్రమే. వీటన్నిటినల్ల ప్రభుత్వవిధానాలకు ముస్లింలు పరిగా అవగాహన చేసుకోవడానికి తోడ్పడ్డాయి.

ముస్లింలలో తమకుఇంకా ప్రాబల్యం ఉన్నదనే మజ్లిస్ విశ్వసిస్తున్నది.

(మిగతా శీర్షికలో)

లావోస్ తటస్థవర్గ సైనిక ప్రధాన కార్యాలయంపై పాథెట్ లావో దళాలముట్టడి

వియంటైన్, మే 17

లావోస్ మధ్యప్రాంతంలో తటస్థ వర్గానికిచెందిన సైన్యాల సైనికాధికారి అవరల్ కాంగ్‌లీ ప్రధాన కార్యాలయాన్ని కమ్యూనిస్టు అనుకూలపాథెట్ లావో దళాలు పూర్తిగా చుట్టుముట్టాయని పశ్చిమరాజ్యాల సైనిక వర్గాలవారు నేడు ఇక్కడ తెలిపారు.

పాథెట్ లావో దళాలకు ఉత్తర వియత్నాం దళాలు సాయం వచ్చినట్టు భావిస్తున్నారని అదే వర్గాలవారు పేర్కొన్నారు.

తటస్థవర్గం వారి ముఖ్యపట్టణమైన ముఆంగ్ ఫన్‌కు 8 మైళ్ళ దూరంలో ఒక కొండను పాథెట్ లావోదళాలు నిన్న ఆక్రమించుకున్నాయి.

లావోస్ ఉత్తర ప్రాంతంలో పుకన్ కొండ ఇదివరకే కమ్యూనిస్టుఅనుకూల దళాల స్వాధీనంలోఉంది వారుఇప్పుడు పుకెంగు కొండపై దాడి జరుపుతున్నట్టు తెలుస్తున్నది.

జాలాల్లిష్ట పరిస్థితి ఉత్పన్నమైనదనీ, తన ప్రధాన కార్యాలయంపై పాథెట్ లావోదళాలు దాడిచేయగలవని అవరల్ కాంగ్‌లీ నిన్న వియంటైన్‌కు రేడియోద్వారా వార్తపంపారు. అయితే పరిస్థితి మరి అంత విషమంగా లేదని మరికొంత సేపటికి ఆయన మరొక వార్త కూడా పంపారు.

లావోస్ పరిశీలకసంఘంలో సభ్యులైన కెనడా, ఇండియా అధికారులు బ్రిటిష్ సైనికబలహీనతతోకలసి విమానంలో ముఆంగ్ ఫన్‌కువెళ్ళారు వారితో వెళ్లడానికిసోవియట్ సైనిక సలహాదారు నిరాకరించారు

పాథెట్ లావో దళాలు తీవ్రంగా దాడి సాగించిన పక్షంలో, అవరల్ కాంగ్‌లీ సర్వసాధికారాన్యాలలోకి తిరోగమించడం అనివార్యం అగుతుందని భావిస్తున్నారు.

సోవన్న ఫౌమా ప్రకటన

లావోస్‌లోని జార్న్మైదానాలలో వున్నతటస్థవర్గ సైనికనాయకుడుఅవరల్ కాంగ్‌లీ కేంద్రస్థానాలపై కమ్యూనిస్టు పాథెట్ లావో దళాలు, ఉత్తరవియత్నాం దళాలు దాడిజరిపినట్లు లావోస్ ప్రధాని ప్రిన్స్ సోవన్నఫౌమా నిన్న ప్రకటించారు. ఆయన లావోస్ రాజధానగరం వద్ద కలుసుకొనే నిమిత్తం బయలుదేరి వెళ్ళారు.

విజయవాడలో డ్రగ్ బ్యాంక్ ఏర్పాటు

(ఆంధ్రభూమి వార్తినిధి)

విజయవాడ, మే 18

స్థానిక రోటరీక్లబ్, ఒక డ్రగ్ బ్యాంకును గత బుధవారంనాడుఇక్కడ ఏర్పాటుచేసినది.

డ్రగ్‌క్లబ్, ఆశ్రయదలరూపాయలు విలువచేయు ఔషధాలను పెయింట్ అని అన్నారు అనంతరం అన్నారు సూపరింటెండెంట్లకు వంపిణీచేసింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ పి. జి. పాంజాగు అధ్యక్షత వహించారు. డాక్టర్ చాగంటి సూర్యనారాయణమూర్తి ఔషధాలను అవిష్కరించారు. అంతకుముందు రోటరీక్లబ్ కార్యదర్శి శ్రీ డి ఎస్. దత్తుబ్బాయి లక్ష్యాలను వివరించారు. [illegible] రోటరీక్లబ్ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీ, పి. సుందరరావు వందన సమర్పణ చేశారు.

పంచాంగం

మంగళవారం

19-5-1964

శ్రీ క్రోధి సంవత్సర వైశాఖ శుద్ధ అష్టమి ఉదయం 5-53 వరకు మఖ ఉదయం 10-41వరకు వర్జ్యం సాయత్రము 6-54 మొదలు 8-38 వరకు నవమి తిథి.

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు మంది. ప్రత్తినూలు వడుదుడుకుగా ఉండును నూనెలు మంది. ధాన్యాలు నిలకడగా ఉండును

రైతులకు:- నూతన పారంభములకు అవరాలు అనుకూలము కాదు

మంచిరెడ్డిలు - ప్రయాణాలకు గృహమార్పులకు. నూతన ప్రయత్నాలకు, పెట్టుబడులకు బంధుమిత్రులతో వ్యవహరించుటకు మంచిది కాదు మధ్యాహ్నం అన్నివిధముల అనుకూలించును స్పెక్యులేషన్ లాభించును.

అదృష్ట సంఖ్యలు:- 9-5-0

ఆంధ్రభూమి

మంగళవారం, 19 మే 1964

ఏ. ఐ. సి. సి. సమావేశం

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మూడురోజుల బొంబాయి సమావేశం ఫలితాలు అనుభవజ్ఞుల అంచనాలకు అనుగుణంగానే ఉన్నాయి. సాధించినదేమిటని వెనుదిరిగి చూస్తే, సమావేశాలు ఏవో సాధిస్తాయని ఆశించడం పొరపాటని యథాప్రకారం తేలిపోయింది. కాంగ్రెస్ సంస్థ నియమావళిలో కొంత మార్పూ, థేబర్ కమిటీ నివేదికకు ఆమోదం, పాకిస్తాన్ ఇండియాలలోని మైనారిటీవర్గాల భద్రత గురించి ఆదర్శప్రబోధాలు చేసే తీర్మానం— యివి తప్ప కొత్త ఆలోచనా రీతులేవీ లేవు. సంస్థ నియమావళి మార్పు పార్టీ సమస్య; థేబర్ కమిటీ నివేదికను ఆమోదించడం, బ్యాంచనం, మైనారిటీ భద్రత గురించిన తీర్మానం చర్వితచర్వణం. ఇంతమాత్రపు నిరర్థక ఫలితాల కోసం భారీఎత్తున అంత సమావేశం జరిగింది.

థేబర్ కమిటీ నివేదికపై ఎనిమిది గంటలసేపు సుదీర్ఘ చర్చ జరిపిన సభ్యుల ఉపన్యాసాలు—పత్రికలలో వెలువడినంత వరకూ-పరికిస్తే ఒక్క విషయం స్ఫుటంగా రుజువవుతున్నది. చర్చలో పాల్గొన్న వారిలో అత్యధికులకు నిజానికి మాట్లాడడానికేమీ లేదు. థేబర్ నివేదికలో స్పష్టమైన విధాన సూచనలు లేవు. అందువల్ల సభ్యులు ఎవరికి తోచిందివారు మాటాడారు. నివేదిక కేవలం మాటలమూట తప్ప కార్యాచరణకు ఉపకరించేది అందులో ఏమీ లేదని ఒత సభ్యుడంటే వ్యవసాయోత్పత్తిని పెంచడానికి నిర్దిష్టమైన మార్గాలేమిటో నివేదిక సూచించలేదని మరొకరన్నారు. మొత్తంమీద చర్చయావత్తూ ఒక బాతాఖానీగా నడిచిందిగాని, ఆయా సమస్యల స్వరూపాలను క్షుణ్ణంగా ఆలోచించి అర్థం చేసుకుని ప్రసంగించినవారు ఒకరూ లేకపోయారు. కాంగ్రెస్ వారు మానసికంగా ఎంత స్తబ్ధత్వంలోకి దిగజారిపోయారో పాత గ్రామఫోను రికార్డువలె ఏవేవో ఆదర్శాలను అలవాటు ప్రకారం వల్లించడం తప్ప, ఆలోచించే శక్తిని ఎలా కోల్పోయారో తెలుసుకునేందుకు మొన్నటి ఏ ఐ.సి.సి చర్చలు ఉపకరిస్తాయి

'దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించాలి' — 'వ్యవసాయోత్పత్తి పెంచాలి'— అనే నినాదాలను ఏకరువు పెట్టడానికి ఏ. ఐ. సి. సి. సమావేశం కానక్కర లేదు. ఎలాగనిర్మూలించాలి?—ఎలాగ పెంచాలి? అనే సమస్యలకు విస్పష్టమైన, ఆచరణ సాధ్యమైన విధానాలనూ మార్గాలనూ సూచించగల్గాలి. అది చేత కానినాడు కనీసం పటాటోపమైన నిరర్థక సమావేశాలను విరమించి ప్రజలలో హాస్యాస్పదం కాకుండా ఊరుకోవడం వివేకం.

సమావేశం మొత్తంమీద ప్రయోజనకరమైన పసంగాన్ని చేసినవ ఒక్క కృష్ణమీనన్. ఆయన రాజకీయ ఆర్థిక సిద్ధాంతాలతో అందరూ ఏకీభవించవచ్చు ఏకీభవించకపోవచ్చు కాని ప్రతి సమస్యనూ అయన నిశితమైన మేధస్సుతో పరిశీలిస్తారు; శ్రమపడి అధ్యయనంచేస్తారు. లోతుగా ఆలోచిస్తారు. స్పష్టమైన పరిష్కార మార్గాలు సూచిస్తారు. ఆ మార్గాలను తిరస్కరించ వచ్చు. అది వేరే విషయం కాని ఆచరణ సాధ్యమైన ప్రత్యామ్నాయ మార్గాలను తక్కిన వారు సూచించవచ్చా? పరిష్కార విధానాల సంగతి అటుంచుదాము. సమస్య స్వరూపమేమిటో కృష్ణమీనన్ అర్థం చేసుకుంటున్నారు. ఆయన చేస్తున్న నాడీ నిదానం సరియైనది. ఆయన ఏదీ అస్పష్టంగా మాటాడ లేదు.

"ఇండియా బీద దేశం కాదు. అధిక ప్రజలుమాత్రం బీదవారు. రెండింటికీ తేడా ఉంది." అన్న కృష్ణమీనన్ వాక్యాలు అతురాలా నిజం. దేశంలోని సంపద కొద్దిమంది చేతుల్లో యిరుక్కుపోయింది పారిశ్రామిక వ్యవస్థలో మార్పు రావాలి— అంటూ ఎటువంటిమార్పు రావాలో ఏమేమిచర్యలు తీసుకోవాలో అరిటిపండు వొలిచినట్టు చెప్పారు శ్రీమీనన్. అలాగే వ్యవసాయ రంగం గురించి ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలుగమనించదగినవి. "వ్యవసాయ రంగానికి సంబంధించి ఇండియాలో ఉన్నన్ని చట్టాలు, శాసనాలు ప్రపంచంలో మరి ఏ దేశంలోనూ లేవు ఐనా ఉత్పత్తి స్తభించిపోయింది." అన్నారాయన. అంటూ ఆ రంగానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. అలాగే ప్రభుత్వం అనుసరిస్తున్న ద్రవ్య విధానం, బ్యాంకుల జాతీయకరణ, గుత్తదారీ పోకడవల్ల దేశానికి జరుగుతున్న హాని, 85 శాతం ప్రజలు వ్యవసాయోత్పత్తిపై ఆధారపడుతున్న పరిస్థితిని మార్చి గ్రామీణ పరిశ్రమలలోకి అత్యధికులను మళ్ళించడానికి తీసుకోవలసిన చర్యలు— వీటన్నింటిగురించి శ్రీ మీనన్ కూలంకషమైన అధ్యయనం చేసి నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు చేశారు ఆయన సూచనలు మినహాయిస్తే తక్కిన వారి వందరివీ ఊకదంపుడు ఉపన్యాసాలు.

కేరళ పి.సి.సి. అధ్యక్షుని ఎన్నికకు జూన్ 14న సమావేశం

బొంబాయి. మే 18

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి నూతన అధ్యక్షుని ఎన్నుకోవడానికి జూన్ 14వ తేదీన సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ కె.పి సి సి ని ఆదేశించారు.

కె.పి.సి.సి. అధ్యక్షులు శ్రీ కె. పి. మాధవన్ నాయర్ కొంతకాలం క్రిందట తన రాజీనామాను సమర్పించినవిషయం పాఠకులకు విదితమే.

నేడే శ్రీ సంజీవరెడ్డి 52వ జన్మదినం

నవ్యాంధ్ర నిర్మాత:ఏకైక ప్రజానాయకుడు

శ్రీ నీలం సంజీవరెడ్డి

ఆంధ్ర జాతి రాజకీయ చరిత్రలో శాశ్వతంగా ధ్రువతారలుగా ప్రకాశించే ఇరువురు మహాపురుషులు కీ.శే. టంగుటూరి ప్రకాశం పంతులుగారు మరియు డాక్టర్ నీలం సంజీవరెడ్డిగారు

స్వాతంత్ర్య సంగ్రామంలో శ్రీసంజీవరెడ్డిగారు సైతం ప్రముఖపాత్రవహించినను కీ.శే. ప్రకాశంగారి జీవితగాథ యే ఆంధ్రజాతి స్వాతంత్ర్య పోరాట చరిత్ర చనిపోయేవరకు ప్రకాశం పంతులుగారు రాజకీయాలలో ముఖ్యపాత్ర వహించినను స్వాతంత్ర్య సంపాదన నాటి నుండి నేటివరకు శ్రీ సంజీవరెడ్డిగారి జీవిత చరితయే మన ఆంధ్ర ప్రజల రాజకీయ చరిత్ర

జాతీయకాంగ్రెసుకుఅధ్యక్షులై అఖిలభారత కాంగ్రెసు అగ్రనాయకులలో ఒకరుగా పేరొందిన కీ.శే. పట్టాభి సీతారామయ్యగారి తరువాత కాంగ్రెసుకు అధ్యక్షులై అగ్రనాయకులలో ఒకరుగా పట్టాభిగారి స్థానాన్ని ఆక్రమించి ఈనాడు రాణించేది శ్రీ సంజీవరెడ్డి గారనుటలో అతిశయోక్తి ఏమాత్రము లేదు

అఖిలభారత స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో కీ.శే పట్టాభి ప్రకాశం గారలు సమకాలీనులుగా యుండి తమ జీవితకాలంలో నిర్వహించిన పాత్రను వారి తదనంతరం వారిరువురికి అభిమాన పాత్రుడు విశ్వసనీయుడు అయిన శ్రీ సంజీవరెడ్డిగారు ఒక్కరే ఈనాడు నిర్వహించగలగడానికి ముఖ్య కారణం ఆ యిరువురు మహాపురుషుల సాన్నిధ్యంలో ఆయన పొందిన శిక్షణయే దీనికితోడు వ్యక్తిగతంగా వారిలో గల అసమాన ప్రతిభా విశేషాలు సునిశిత బుద్ధి, ఆత్మాభిమానము మరియు వారి వంశ గౌరవము ఈ మహాదవకాశాన్ని ప్రసాదించినవి శ్రీ ప్రకాశం గారి త్యాగబుద్ధి. పట్టుదల. కార్యదీక్ష ధైర్య సాహసాలతో పాటు పట్టాభి గారి సూక్ష్మజ్ఞానము. దూరదృష్టిని తనలో జీర్ణించుకొనబట్టే శ్రీ సంజీవరెడ్డిగారు చిన్న వయస్సులోనే అగ్రనాయకుల కోవకు చేరుకోగలిగినారు.

కరువుకాటకాలకు నిలయమైన రాయలసీమ ప్రాంతంలో మారుమూలనున్న ఒక సామాన్య రైతుకుటుంబంలో ఇప్పటికి 51 సంవత్సరముల క్రితం. 1913 మేనెల 19వ తేదీన జన్మించిన ఈ పుత్రరత్నముఅఖిలభారత స్థాయిలో ఇంతటి కీర్తిప్రతిష్ఠలు పొందగలుగుతారని ఊహించగలిగినవారున్నారనుట అసంభవం. 18 సంవత్సరముల బాల్యప్రాయంలో విద్యార్థిగా యుండుటూ మహాత్ముడు పూరించిన శంఖారావానికి పులకితుడై ఉద్రేకంతో ముందువెనుకలు కానక స్వాతంత్ర్య సంగ్రామంలో దుమికిన శ్రీ సంజీవరెడ్డిగారు సయితం తన భవిష్యత్తు ఇంత ఉజ్వలంగా ఉంటుందని ఊహించటంగాని ఆశించటంగాని అసాధ్యమైన విషయం.



విద్యార్థి నాయకుడుగా. యువజన నాయకుడుగా తన జిల్లాలో ప్రజాఉద్యమాలనునిర్వహించుట గమనించటంతో పాటు సంజీవరెడ్డిగారి తెలివితేటలు కార్యదీక్ష మరియు త్యాగశీలతను గురించిన శ్రీ పట్టాభిగారు శ్రీ సంజీవరెడ్డిగారిని ఆశీర్వదించి రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శిని చేయటంతో శ్రీ సంజీవరెడ్డిగారి శక్తి సామర్థ్యాలు ప్రజలందరికీ తెలియవచ్చినవి. వారు రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శిగాయున్న 12 సంవత్సరాల కాలంలో రాష్ట్రం నలుమూలల పర్యటించి, మారుమూల గ్రామాలకు సహితం కాంగ్రెసు సందేశం అందింపుటద్వారా సామాన్యప్రజల విశ్వాసాన్ని చూరగొని కాంగ్రెసు మహాసంస్థను నిజమైన ప్రజాసంస్థగా రూపొందించిరి

శ్రీ సంజీవరెడ్డిగారి పార్లమెంటరీ జీవితం 1946లో ప్రథమంగా ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి శాసనసభ సభ్యులుగా ఎన్నుకొబడడంతో ప్రారంభం అయింది 1946లోనే వారు మద్రాసు రాష్ట్ర లేబర్ పక్షం కాంగ్రెసుపార్టీ కార్యదర్శిగా ఎన్నుకొబడిరి తరువాత రాజ్యాంగ పరిషత్తు సభ్యులుగా. రాజ్యసభ సభ్యులుగా కూడా ఎన్నుకొబడి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో స్వరాజ్య రామస్వామి రాజాగారి ప్రభుత్వంలో 1949వ సంవత్సరములో శ్రీ సంజీవరెడ్డిగారు ప్రప్రథమంగా మంత్రిపదవి నలంకరించిరి.

శతాబ్దాల తరబడి ఛిన్నాభిన్నమై వివిధ ప్రభుత్వాలమధ్య నలిగిపోతున్న ఆంధ్ర జాతి ని ఏకపరిపాలన క్రిందకు సమీకరించుకోవాలనే దృఢసంకల్పంతో ఎన్ని కష్టాలను నష్టాలను అయినాతెక్కచేయక 1953లోనే దేశంమొత్తంలో ప్రప్రథమ భాషా రాష్ట్రం "ఆంధ్ర రాష్ట్రం" సాధించుకొని ప్రజాస్వామ్య మనుగడకు భాషారాష్ట్రాలే జీవగర్రయను సత్యాన్ని రుజువుచేసి [redacted] పాలు అయిన ఆంధ్ర రాజకీయాలను తిరిగి ఒక దారికి తెచ్చి వెనుకటి సమైక్యతను, సామరస్యాన్ని సాధించుటలో కృతకృత్యులు కాగలిగిన నాయకత్వ పటిమ మరియు రాజకీయ నైపుణ్యము వారికే చెల్లుతుంది.

ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలోనే మనజాతి భావిభాగ్యోన్నతికి ప్రాణప్రదమైన, అతి ప్రధానమైన ప్రాజెక్టులు, 1. నాగార్జున సాగర్, 2. తుంగభద్ర హైలెవల్ ఛానల్, 3. వంశధార, 4 సీలేరు, 5. శ్రీశైలం రిపోచంపాడు మొదలుగాగల ప్రాజెక్టుల నిర్మాణమునకు ప్రారంభము చేయించి ఆంధ్రులపాలిటి అవరభగీరథులుగా తన నామము సార్థకము చేసుకున్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా ఒక ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించుకున్నారు. కేరళ మరియు ఒరిస్సా రాష్ట్రములలో సుస్థిర ప్రభుత్వాలను నెలకొల్పగలగటం. మొత్తం భారతావనిలో మూడవ జనరల్ ఎన్నికలు అతిజయప్రదంగా నిర్వహించి, అన్నిరాష్ట్రాలలోను, మరియు కేంద్రములోను కాంగ్రెసు ప్రభుత్వాలను నెలకొల్పిన కీర్తివారికే లభించింది.

ప్రజాస్వామ్యంలోనున్న పక్షగా ఏ విశ్వాసాన్ని ఆధారంగా చేసుకొని పరిపాలనా యంత్రాంగంలో అత్యంత విప్లవాత్మకమైన అధికార వికేంద్రీకరణను ప్రప్రథమంగా మన రాష్ట్రంలో అమలు పరచి దేశం మొత్తంలో మిగిలిన రాష్ట్రాలవారికి మార్గదర్శకులైరి.

శ్రీ సంజీవరెడ్డిగారు ఎంతటి మహోన్నత పదవినైనను అతిసునాయాసంగా వదలివేయగల త్యాగశీలి. 1951లో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవి పోటీలో విజయం అనుకూలాన్నప్పటికీ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మొట్టమొదటి సారి మంత్రి పదవి స్వీకరించిన శ్రీసంజీవరెడ్డిగారు రెండు సంవత్సరాలైనా నిండక పూర్వమే స్వచ్ఛందంగా తమ మంత్రిపదవికి రాజీనామానివ్వటం వారి కాంగ్రెసుభక్తికి మరియు త్యాగబుద్ధికి నిదర్శనము. ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డప్పుడు తాను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు పార్టీ నాయకులుగా ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కాగలిగియుండి గూడా కీ.శే. పత్రికాకారం పంతులుగారిని ఆహ్వానించి వారిని ముఖ్యమంత్రిని చేయటం శ్రీసంజీవరెడ్డిగారి రాజకీయ చతురతకు, విశాలహృదయానికి తార్కాణం. 1955 మధ్యంతర ఎన్నికల తదనంతరం ముఖ్యమంత్రి పదవికై జరిగిన ప్రయత్నంలో రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తనకుతాను పోటీ

(మిగతా 4వ పేజీలో)

శీలం సిద్ధారెడ్డి

[కార్యదర్శి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ]

భారతీయ సంస్కృతిలోని ఉత్తమ విలువల అభిమానులకొక విజ్ఞప్తి

మన సంస్కృతిని గురించి మనమెన్ని గొప్పలు చెప్పుకున్నా దానిని మన కన్నా ఎక్కువ ప్రేమించేది కొందలు విదేశీయులని చేప్తే అందులో ఆశ్చర్యపడవలసిన దేమీలేదు మన సాంప్రదాయాన్ని సాహిత్యాన్నీ, సంస్కృతినీ వీలైనంతమట్టుకూ కూలంకషంగా అధ్యయనించి వాటిని ఆధునిక శాస్త్రీయ పద్ధతులతో పరిశీలించి వివిధ గ్రంథాలువ్రాసి మన సంస్కృతిని గురించి మనకే ఆశ్చర్యులైన ఘనత కొందలు విదేశీయులకే దక్కింది.

మత్స్యావతారంలో విష్ణువువేదాలను ఎలా ఉద్ధరించాడో మనకు తెలియదుగాని, ఇటీవలి గతంలోమాక్సుముల్లరు విల్సను మొదలైన పాశ్చాత్యులు వేదాలను గ్రంథస్తం చేయించి, వ్యాఖ్యానాలు, టీకలు, తాత్పర్యాలు వ్రచించి మనవంటక్కడ ముక్కలోథ పర్చుకోకుండా మోక్షే వేదాలను చక్కగా అవగాహన చేసుకొని ఆదరించే స్థితికి తీసుకొచ్చారు.

భారతదేశం మీద ప్రేమకొద్దీ, ఈ దేశీయుల చరిత్ర సంస్కృతి తెలుసుకోవాలనేఅభిలాషకొద్దీ మెకెంజీ శాస్త్రిని మొదలైన పూజనీయులు అమూల్యమైన తమ కాలాన్నీ, అవ్యక్తా గడపదగిన జీవితాన్ని, ఆర్జించిన ధనాన్ని వెచ్చించి మన సంస్కృతిని కొంత నిలబెట్టారు.

ప్రతి ప్రాంతీయభాషకూ శాస్త్రీయమైన అకారాది నిఘంటువు విరచించిన పుణ్యం విదేశీయులదే అని చెప్పుకొంటే అందులో అతిశయోక్తి ఉండదేమో!

ఈ దేశానికివచ్చి, ఇప్పటి ప్రశాంతమైన ప్రకృతిని ప్రకీర్ణమైన సంస్కృతిని తిలకించి వైవిధ్యాన్ని నిభ్రాంతులై విశిష్టతకు సమ్మోహితులై మన గానానికి పులకించి, శిల్పాలకు ఆశ్చర్యపడి, నాట్యానికి తలలూచి, సాహిత్యానికి విద్యార్థులై మొత్తంమీద మన జీవిత విధానాన్ని అర్థం చేసుకొని మన హృదయాలను పేర్మించే విదేశీయులు ఇప్పటికీ ఎందరో వున్నారు.

అటువంటి వారిలో శ్రీ ఆర్థూరఐసెన్ బర్గు ఒకరు. ఆయన అమెరికన్ పౌరుడు హార్వార్డు విశ్వవిద్యాలయం పట్టభద్రుడు. అమరుడైన అధ్యక్షుడు కెన్నడీ సహపాఠి. మానసిక శాస్త్రంలో డిగ్రీసంపాదించిన, పుస్తకప్రచురణలో శాస్త్రీయమైన పరిజ్ఞానం సంపాదించిన వ్యక్తి శ్రీ ఐసెన్ బర్గు ఒక దశాబ్దం క్రిందట ఫోర్డు సంస్థవారి ఉద్యోగిగా మన దేశానికి వచ్చాడు. దక్షిణభారతపు ప్రధాన సంస్థకు సలహాదారుడుగా యెక్కువకాలం మద్రాసులో గడిపాడు ఇప్పుడీయన న్యూఢిల్లీలో ఉంటున్నాడు.

మన సంస్కృతికూడా చాలమటుకు కులవృత్తిగానే ఉంటుందన్న సంగతి ఆయన గుర్తించాడు. మన శిల్పం, గానం, నాట్యం మొదలైన విద్యలలోని రహస్యాలు, మెళకువలు. సంప్రదాయాలు వంశానుగతంగా తండ్రి నుంచి కుమారుడికి సంక్రమించి నేటిదాకా నడిచినంగా ఉన్న సంగతి శ్రీ ఐసెన్ బర్గు అందరిలాగా తనూ గుర్తించాడు. అయితే ఆధునిక ఆర్థిక విధానాలవల్ల ఆమూలాగ్రం మారిపోయిన సమాజంలో కులవిద్యలపై మక్కువలేక, ఆసక్తి లేక పోవటంతో ఆ కళలు అంతరించటంగాని, అందుకు సహాయం చేయవలసిన అవసరం ప్రతిసహృదయునిపైనా వుందని శ్రీ ఐసెన్ బర్గు భావించాడు శ్రేయోరాజ్య స్థాపనకు, సమాజపు సర్వికాసానికి పాటుపడుతూ, ప్రణాళికలువేస్తూ యెక్కడలేని డబ్బూ పన్నాలకలు అమలు పరచడానికే వినియోగించే భారత ప్రభుత్వం పైన అదనపు భారం లేకుండా ఈ సంస్కృతి రక్షణకు విదేశీయులు తోడ్పడితే బాగుంటుందని శ్రీ ఐసెన్ బర్గు విశ్వసించాడు.

ఈవిశ్వాసంతోనే ఆయన ఒక పథకం వేసి దానిని రెండు వందల మంది భారతీయులకు, కొందరుఅమెరికన్లకు సంపించాడు, వీళ్ళలో కళాకారులూ, పారిశ్రామికవేత్తలూ, ప్రభుత్వోద్యోగులూ, విద్యావేత్తలూ, పత్రికా సంపాదకులూ పండితులూ, రాజకీయ నాయకులూ మొదలైన వారందరూ వున్నారు. వీళ్ళలో అధిక సంఖ్యాకులు శ్రీ ఐసెన్ బర్గు పథకాన్నిహర్షించి ఆమోదించారు.

ఈ పథకంలోని ముఖ్యాదేశాలను కొన్నింటిని ఈ క్రింద పొందుపరుస్తున్నాను:

1. శాస్త్రీయ పద్ధతులలో కళాఖండాలను సంరక్షించే విద్యను విశ్వవిద్యాలయాలలో బోధించే శాఖను ఏర్పరచాలి. ప్రస్తుతం ఏ భారతీయ విశ్వవిద్యాలయంలోనూ ఈ శాస్త్రాన్ని నేర్పడంలేదు. ఇందులో ఉత్తీర్ణులవడానికి కొందరు భారతీయులను విదేశాలకు పంపాలి. విదేశీయులు కొందర్ని ఇక్కడికి రప్పించి ఆ విద్యను ఇక్కడ నేర్పించాలి.

(2) కళాచరిత్ర బోధనలో ప్రమాణాలను పెంచాలి. ఈ విద్య అవధులను విస్తరింపజేయాలి. ఇరుగు పొరుగు దేశాల కళలతోపులనాత్మకమైన ప్రబోధం జరగాలి. ఆధునిక దృశ్యశ్రవ్యసాధనాలతో బోధన జరిపించాలి.

(3) కొన్ని సంస్థలకు, కొంతమంది, వ్యక్తులకు టేపురికార్డింగ్ యంత్రాలను టేపులను సమకూర్చి చేయాలి. జానపద గేయాలను, కథలను, బాలా వృద్ధులైపోతున్న సంగీత విద్వాంసులు పాడే కృతులను, ఇతర సంగీత రచనలను టేపు మీదకు సత్వరం ఎక్కించాలి పెంటనే రికార్డు చేయకపోతే నిశ్శబ్ద

(మిగతా 4వ పేజీలో)

ఆరుద్ర

పొట్టకూటికి పేరే పృష్ఠంలో వ్యాపకాలో కొందలు చేపట్టక తప్పదనీ, భారతదేశంలో సాంస్కృతిక విషయాలలో యేటేటా గొప్పనష్టంవాటిల్లుతున్నదనీ శ్రీ ఐసెన్ బర్గు స్పష్టంగా గ్రహించాడు. "సరిగ్గా సంరక్షించుకొనే సౌకర్యాలు లేక తాళపత్ర గ్రంథాలు మొదలైనవి చెదపురుగుల పాలవుతున్నాయి. అస్పష్టంగా వచ్చే జానపద గాథలు చెప్పేకథకుల మరణంవల్ల భర్తీ చేసుకోలేని లోటు ప్రతి సంవత్సరం కలుగుతూనే ఉంది. గొప్ప నాట్యకళాకారుల మృతివల్ల ఆ ప్రత్యేక నాట్యశాఖలో శాశ్వతమైన నష్టం కలుగుతూవుంది. ప్రఖ్యాతమైన గాయకుడు చనిపోడంవల్ల ఆ సంప్రదాయంలో ఉండే కృతులెన్నో కరిగిపోతున్నాయి. కేరళ దేశం నుండి కాశ్మీరం దాకా వుండే దేవాలయాల కుడ్యాలపై శోభిల్లే దివ్యచిత్రాలూ, శిల్పాలూ హానికరమైనవల్లా. వాతావరణం వల్లా క్రమక్రమంగా వన్నెకరిగిమాసి మాయమైపోతున్నాయి" అని శ్రీఐసెన్ బర్గు విచారంలో గుర్తించాడు.

ఈ సాంస్కృతిక సంపదను సంరక్షించుకోవలసిన బాధ్యత భారతీయులదే గాని, అందుకు సహాయం చేయవలసిన అవసరం ప్రతిసహృదయునిపైనా వుందని శ్రీ ఐసెన్ బర్గు భావించాడు శ్రేయోరాజ్య స్థాపనకు, సమాజపు సర్వికాసానికి పాటుపడుతూ, ప్రణాళికలువేస్తూ యెక్కడలేని డబ్బూ పన్నాలకలు అమలు పరచడానికే వినియోగించే భారత ప్రభుత్వం పైన అదనపు భారం లేకుండా ఈ సంస్కృతి రక్షణకు విదేశీయులు తోడ్పడితే బాగుంటుందని శ్రీ ఐసెన్ బర్గు విశ్వసించాడు.

ఈవిశ్వాసంతోనే ఆయన ఒక పథకం వేసి దానిని రెండు వందల మంది భారతీయులకు, కొందరుఅమెరికన్లకు సంపించాడు, వీళ్ళలో కళాకారులూ, పారిశ్రామికవేత్తలూ, ప్రభుత్వోద్యోగులూ, విద్యావేత్తలూ, పత్రికా సంపాదకులూ పండితులూ, రాజకీయ నాయకులూ మొదలైన వారందరూ వున్నారు. వీళ్ళలో అధిక సంఖ్యాకులు శ్రీ ఐసెన్ బర్గు పథకాన్నిహర్షించి ఆమోదించారు.

ఈ పథకంలోని ముఖ్యాదేశాలను కొన్నింటిని ఈ క్రింద పొందుపరుస్తున్నాను:

1. శాస్త్రీయ పద్ధతులలో కళాఖండాలను సంరక్షించే విద్యను విశ్వవిద్యాలయాలలో బోధించే శాఖను ఏర్పరచాలి. ప్రస్తుతం ఏ భారతీయ విశ్వవిద్యాలయంలోనూ ఈ శాస్త్రాన్ని నేర్పడంలేదు. ఇందులో ఉత్తీర్ణులవడానికి కొందరు భారతీయులను విదేశాలకు పంపాలి. విదేశీయులు కొందర్ని ఇక్కడికి రప్పించి ఆ విద్యను ఇక్కడ నేర్పించాలి.

(2) కళాచరిత్ర బోధనలో ప్రమాణాలను పెంచాలి. ఈ విద్య అవధులను విస్తరింపజేయాలి. ఇరుగు పొరుగు దేశాల కళలతోపులనాత్మకమైన ప్రబోధం జరగాలి. ఆధునిక దృశ్యశ్రవ్యసాధనాలతో బోధన జరిపించాలి.

(3) కొన్ని సంస్థలకు, కొంతమంది, వ్యక్తులకు టేపురికార్డింగ్ యంత్రాలను టేపులను సమకూర్చి చేయాలి. జానపద గేయాలను, కథలను, బాలా వృద్ధులైపోతున్న సంగీత విద్వాంసులు పాడే కృతులను, ఇతర సంగీత రచనలను టేపు మీదకు సత్వరం ఎక్కించాలి పెంటనే రికార్డు చేయకపోతే నిశ్శబ్ద

(మిగతా 4వ పేజీలో)

జనవాణి

నాటక కళాపరిషత్తు అనంతపురం వింతలు

ఆర్యా,

ఈ ఏడాది ఆంధ్రనాటక కళాపరిషత్తు నాటకపోటీలంటూ ఇటీవలే అనంతపురంలో జరిగాయని తెలిసిన ఆంధ్ర జనానీకం ఎందరుంటారని సందేహం వస్తున్నది. ఐదురోజులపాటు నాటికలు నాటకాలు ఏకపాత్రాభినయాలు ప్రముఖ నిపుణులు కళాకారులకు సన్మానాలు జరిగినా వాటినిగూర్చి సమగ్రమైన వార్తలే ఆంధ్ర ప్రజానీకానికి అందలేదు ఏరోజు ప్రదర్శనల శాలుకు ఆరోజు వార్తలు ప్రముఖంగా పత్రికలలో రావలసివుండగా ఉత్సవాలు పూర్తయ్యాక కూడా ఒక సమగ్రమయిన వార్తలేదు.

ఇంకా ఆశ్చర్యమేమంటేనలుగురుతుల వివరాలుకూడా వివిధ పత్రికల్లో వివిధరకాలుగా ప్రచురించబడ్డాయి ఇంకా అన తపురంలో జరిగిన ఏర్పాట్లను గురించి అక్కడికి వెళ్ళి వచ్చిన వాళ్ళు వర్ణిస్తూంటే నిజంగా వాళ్ళను చూసి జాలివేసింది భోజన సదుపాయాల మాట అటుంచి కనీసం ఈ వెనకబడిన గాడ్పుల్లో మంచి నీళ్ళకయినా వాళ్ళు తిన్నగా నోచుకోలేదు

అసలు అన్ని సౌకర్యాలు వున్న హైదరాబాదు లాంటి చోట ఈపోటీలు ప్రతిపటా జరగకుండా పిల్లి ఇల్లుమార్చినట్లు నూరు మూల వాడలలో ఆధునిక నాటకాన్ని ప్రచారం చాలని ఈ పరిషత్తు నిర్వాహకులు ఎందుకు పట్టుదల చూపుతున్నారో ఎవ్వరికీ అర్థము కాదు వాళ్ళ ఆశయము నిజంగా నాటకకళ అభివృద్ధి మాత్రమేనా?

మరొక విత ఈసారి ఆంధ్ర నాటక కళాపరిషత్తు పోటీలకు జడ్జీలలో ఒకరుగా శ్రీ పోతుకూచి సాంబశివరావుగారు వ్యవహరించినట్లు తెలిసింది ఈ జడ్జీలకు కావలసిన అర్హతలు నాటకకళా పాండిత్యం, అనుభవాలు ఎలాంటివి వుండాలో నిర్వాహకులు చెప్పవలసి వుంది ఇవన్నీ చూస్తూవుండే ఈ పరిషత్తు పోటీల నిర్వహణలో ఏమైనా ప్రమాదకరమయిన పోకడలు ప్రవేశించాయేమో సహృదయులు అప్రమత్తంగా కనిపెట్టి చూడవలసిఉంది.

హైదరాబాద్ ధనంజయ

* * *

సాంఖ్యాయన శర్మగారి శతజయంతి

ఆర్యా,

కీ.శే. మహోపాధ్యాయులుఅచంట వేంకటరాయ సాంఖ్యాయన శర్మగారి శతజయంతి మే 25-10-64న (క్రోధి ఆశ్వీజబహుళపంచమి)జరపడానికిఆంధ్ర ప్రభుత్వానికి ఆంధ్రపండితులకి విన్నవిస్తూ పత్రికలలో మేము ఒక 30 మంది వరకూ సంతకాలతో చేసిన విజ్ఞప్తి విజ్ఞులు చదివేఉంటారు. అట్టిశతజయంతి రావోవు ఆశ్వీజ బహుళ పంచమి ఆదివారంనాడు ఆయన జన్మించి 100 సంవత్సరాలు అవుతున్నది గనుక శతజయంతిచేయటంలోని విశేషమేమో ఆంధ్ర మహాజనులకు వివరణ చేయుట అవసరముగదా.

కీ.శే. సాంఖ్యాయన శర్మగారు గత శతాబ్దిలో జన్మించి ఆంధ్రమాతను సాహిత్యకళారంగంలో సేవించిన మహామహులలో అగ్రశ్రేణికి చెందినవారని చెప్పవచ్చును గ్రంథకర్తగా కంటె ఒక చిరస్మరణీయుడైన మహావ్యక్తిగా మేధావిగా. కీర్తిశేషులైన సుప్రసిద్ధులు వేదం వేంకటరాయశాస్త్రి చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి కట్టమంచి రామలింగారెడ్డి చిలకమర్తి మొదలగువారి శ్రేణిలో స్థానాన్ని ఆక్రమించి తమ ఉజ్జ్వల జీవితంలో కొన్ని స్మరణీయమైన ఘట్టాలను, చమత్కారసందర్భాలనుకల్పించి వర్ణించి భావితరములవారిని ఉద్బోధించి ప్రోత్సాహకరంగానిలిచిపోయేఅమూల్యమైన సందేశంగా తమ జీవిత కృషిని మలిచినవారు. పదిమందిలో ఉండేటప్పుడు సహజంగా వారే ప్రధాన స్థానం మాక్రమించేవారు. ఒక్కొక్క విషయంలో విజ్ఞాన సర్వస్వంలాగా విజ్ఞానాన్ని వెదజల్లేవారు. దేశంలో సాహిత్య పత్రిక నెరగనపుడ

భారత స్వాతంత్ర్యోద్యమంపట్ల అమెరికా ప్రదర్శించిన ఆసక్తి

1942-43 సంవత్సరాలనాటి దౌత్యాధికారి నివేదికల ప్రచురణ

వాషింగ్టన్ మే 17

ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో భారతదేశ సమస్యపై అమెరికా, బ్రిటన్ సంబంధాలను వివరించే దౌత్యాధికార నివేదికలను అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది

దౌత్యాధికారుల నివేదికలు 1948 సంవత్సరకాలానికి చెందినవి.

భారతదేశంపై తమ పెత్తనాన్ని వదులుకోవాలనే సంకల్పం బ్రిటన్‌కు ఏమాత్రంలేదని న్యూఢిల్లీలో అమెరికా దౌత్య ప్రతినిధిగా ఉన్న విలియంఫిలిప్స్ ప్రెసిడెంటు రూజ్వెల్ట్‌కు పంపిన నివేదికలో పేర్కొన్నారు.

1948 జనవరిలో న్యూఢిల్లీలో అమెరికా ప్రతినిధి పదవిని చేపట్టిన వెంటనే పంపిన లేఖలో విలియమ్ ఫిలిప్స్ యిలా పేర్కొన్నారు.88కోట్ల మంది భారతీయుల భవితవ్యం నలుగురి చేతుల్లో ఉన్నది. వైస్రాయి, ప్రధాని చర్చిల్ ఆజ్ఞానువర్తి భారత ప్రభుత్వం వైస్రాయి పెత్తనంలో ఉన్నది, కాంగ్రెసుకు అధినేత గాంధీజీ భారతదేశంలోని ముస్లిమ్ ప్రజానీకమంతా తిన్నాచెప్పు దేతుల్లో ఉన్నది.

అప్పటివైస్రాయిలార్డ్ లిన్‌లిత్‌గోను ఫిలిప్స్ యిలా వర్ణించారు. "టోరీదృక్పథానికి ఆయన చక్కని ఉదాహరణం. బ్రిటన్ సామ్రాజ్య వైభవం వెనుకబడినజాతులను పరిపాలించడం బ్రిటన్ బాధ్యతగా భావించే బ్రిటిష్ సాంప్రదాయిక వర్గానికి చెందినవాడు".

1948 జనవరి 22వ తేదీనాడు ప్రెసిడెంట్ రూజ్వెల్ట్‌కు పంపిన నివేదికలో యిలా పేర్కొన్నారు, "ఈవైస్రాయికి అండగా ఇండియాలో 600ఐ.సి.యస్. అధికారులు వున్నారు, బహిప్రపంచ పరిణామాలతో ఎట్టిసంబంధం లేకుండా తమ జీవనోపాధికి ఆధారభూతమైన ఈ పలన పరిపాలనావ్యవస్థ యథాతథంగా కొనసాగాలనివారు మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నారు,

స్వాతంత్ర్య ప్రదానం విషయంలో పురోగతిలోపించడంపట్ల "అందోళనను" ఫిలిప్స్ తమనివేదికలలో పదేపదే వ్యక్తపరిచారు

1944 ఫిబ్రవరి 10వ తేదీన అమెరికా విదేశాంగ మంత్రికి పంపిన నివేదికలో ఫిలిప్ యిలా అన్నారు ఇండియాతో బ్రిటిష్ సంబంధాలలో ఎదిగిన మార్పువట్ల చర్చిల్ ఆజ్ఞానువర్తియైన వైస్రాయికి ఏమాత్రం సానుభూతిలేదనే నిర్ణయానికి రాకతప్పడంలేదు. యుద్ధానంతర పరిస్థితిపై బ్రిటన్ ఎన్ని వాగ్దానాలు చేస్తున్నా, అటాంటిక్ చార్టర్‌లో ఏహామీలను పొందుపరచినా, పరిస్థితిని యథాతథంగా కొనసాగించడానికే బ్రిటన్ దృఢంగా సంకల్పించిందనేఅభిప్రాయం భారతీయులలో ప్రబలంగా ఉన్నది".

1948 ఏప్రిల్ 19 న ఫిలిప్ యిలా తన నివేదికలో పేర్కొన్నారు బ్రిటిష్‌వారు సంతృప్తి వైఖరితో మురుసుకొంటున్నారు. పరిస్థితిలో ఎట్టి మార్పు లేకుండా కొనసాగించడంలోను స్వాతంత్ర సాధనాలక్ష్యంతో కూడిన చర్యగా పేర్కొనతగిన భారత జాతీయ ఉద్యమాన్ని అణచివేయడంలోను బ్రిటిష్‌వారు తమవిధానాలలో విజయం సాధించారు. బ్రిటిష్ సైన్యాల పరిస్థితి అదుపులోఉంచుకొన్నారు భారతీయ సైనికులతోకూడిన దళాలలో అధికభాగాన్ని విదేశాలకు తరలించారన్న అంశం ద్వారాకూడా,బ్రిటిష్ పరిపాలనాధికారాన్ని స్థిరంగా కొనసాగించాలన్న లక్ష్యం వ్యక్తమౌతున్నది"

"బ్రిటన్ వైఖరి తేటతెల్లమౌతున్నది ఎట్టిమార్పు ద్యోతకం కావడం లేదు, జాతీయ నాయకులతో సంప్రదింపులకు యత్నం జరగడం లేదు. యుద్ధానంతర భవితవ్యానికి సైనిక సన్నాహాలు లేవు. యుద్ధం సమాప్తి అనేది అనిశ్చితం కావడంతో, అప్పటికైనా తమకు అనుకూలమైన పరిణామాలు ఉండబోవని భారతీయులు భావిస్తారనే నానమ్మకం.

1948 ఫిబ్రవరిలో గాంధీజీ 21 రోజులపాటు నిరాహారదీక్ష పాటించిన కాలంలో ఫిలిప్స్ ఈ దిగువ విధంగా తమ నివేదికలో పేర్కొన్నారు;

"గాంధీజీ 21 రోజుల నిరాహారదీక్షను తట్టుకొని జీవించగలరని వైస్రాయ్ వ్యక్తిగతంగా భావిస్తున్నా, గాంధీజీ మరణించే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పరిస్థితుల నెదుర్కొగలమనే ధీమాతో వైస్రాయ్, ఆయన సిబ్బంది వేచి ఉన్నారు.

గాంధీజీప్రాణాలను కాపాడెందుకై వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారిలార్డ్ హాలిఫాక్సుద్వారా "స్నేహపూర్వంగా" ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ ఒత్తిడిచేయాలని విలియం ఫిలిప్స్ తమ నివేదికలో సూచించారు గాంధీజీ విజయవంతంగా నిరాహారదీక్షను ముగించారు.

వరంగల్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల కార్యక్రమం

వరంగల్ మే 17

వరంగల్ జిల్లాలోని 560 గ్రామ పంచాయతీలకు ఈనెల 29నుండి వచ్చే నెల 6వ తేదీ వరకు, వివిధ తేదీలలో ఎన్నికలు జరుగుతాయి. బ్లాకుల పునర్వ్యవస్థీకరణకు ముందు జిల్లాలో 18 పంచాయతి సమితులు ఉండేవి. ఇప్పుడు జిల్లాను 14సమితులుగా విభజించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్‌లను స్వీకరించటానికి ఈనెల 18వ తేదీని గడువుగా నిర్ణయించారు 19వ తేదీన నామినేషన్‌లను పరిశీలిస్తారు 22వరకు నామినేషన్‌లను ఉపసంహరించుకోవచ్చు 29వ తేదీనుండి 5రోజుల పాటు పోలింగ్ జరుగుతుంది

జూలై 1వ తేదీనుండి కొత్త పంచాయతీలు అధికారంలోకి వస్తాయి.

మల్యాలలో పశువుల చికిత్స కేంద్రం

(ఆంధ్రభూమి విలేకరి)

కమలాపురం మే 17

హుజూరాబాద్ జిల్లాలోనిమల్యాల గ్రామంలో గత 14 వ తేదీన పశు చికిత్సా కేంద్రానికి సమితి అధ్యక్షుడు శ్రీ యం సి కేశవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు శ్రీ యం లక్ష్మీనరసింహారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సర్ పంచ్ శ్రీ సాంబశివరావు వందన సమర్పణ చేశారు.

రచయితల జీవన పరిస్థితి మెరుగు పడినప్పుడే ఉత్తమ సాహిత్య సృష్టికి అవకాశం

ప్రెస్‌క్లబ్ సాంస్కృతిక సభలో శ్రీగోరాశాస్త్రి అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మే 17

ఇతర దేశాలలో ఉన్నవిధంగా మన దేశంలో రచయితకు సాంఘిక భద్రత ఆర్థిక స్వాతంత్ర్యం, సృజనాత్మక కృషికి అనుకూలమైన వాతావరణం లేవు. రచయితకు సుఖవంతమైనజీవనం కలిగించడం ఎలాఅనే విషయమై సంఘంలో బాధ్యతాయుతులైనవారు ఆలోచించాలి అని శ్రీ గోరాశాస్త్రి నేటి సాయంత్రం ఇక్కడ ప్రెస్ క్లబ్బులో ఆధునిక సాహిత్యం అనే అంశంపై మాట్లాడుతూ అన్నారు

ఆధునిక సాహిత్యంఅంటే ఏమిటనే విషయంలో ఏ ఇద్దరు తెలివారి మధ్య ఏకాభిప్రాయం అంటూ ఉండదనీ సాహిత్యం గురించి మాట్లాడడం అంటే అనేక మందికి మహా సరదా ఉంటుందనీ, కాని మరోకదృష్టితోచూసినప్పుడు ఇది చాలా కష్టమైనపని అని శ్రీ గోరాశాస్త్రి అన్నారు.

ఆధునిక సాహిత్యానికి కొలబద్ద ఏమిటన్న అంశాన్ని ప్రస్తావించి, ఆధునిక సాహిత్యం అనగానే కందుకూరి వీరేశలింగంపంతులు, గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి పంతులు పేర్లనువడికట్టు రాళ్ళుగా ఏకరవు పెడుతుంటారని అన్నారు వీరేశలింగం,గిడుగు కృష్ణశాస్త్రి శ్రీ శ్రీ విరందరినీ యుగకర్తలంటున్నాము 40 సంవత్సరాల కాలంలో ఇంతమంది యుగకర్తలు ఎలా ఉంటారన్నదిదురూహ్యమైనవిషయం

వీరేశలింగంపంతులు ఒక విధంగా 'క్లాసిస్ట్' తాను చేపట్టిన సంఘ సంస్కరణోద్యమానికిసాధనంగా సాహిత్యాన్ని ఆయన ఉపయోగించుకున్నారు తిరుపతివెంకటకవులుప్రజలలో సాహిత్యాభిలాషను, గ్రంథపఠనాసక్తిని పెంపొందింపచేసారు.

ఇక కాల్పనికయుగం.దీనిని ప్రారంభించిన దెవరన్న ప్రశ్నకు రాయప్రోలు వారని కొందరు అంటే, కృష్ణశాస్త్రి అని మరికొందరు అంటారు. ఈశతాబ్దారంభంలో స్వాతంత్ర్యోద్యమ ప్రభావంవల్ల ప్రజలలో నూతన భావాలు జాతీయభావాలు వ్యాప్తిలోవచ్చాయి. అనేక ఉద్యమాలకు పలికే కాల్పనికోద్యమానికి కూడా బెంగాలు పుట్టినిల్లు. ఇందుకురాజకీయకారణాలు ఆధారం. జాతీయ భావాలు పెల్లుబికినరోజుల్లో రాష్ట్రోద్యమం సందర్భంలోను ఆంధ్రప్రాశస్త్యంగురించి వ్రాసిన గీతాలు కొన్ని అప్పుడూ, ఇప్పుడూ నాకు నచ్చలేదు. వాటిలో సమ్యక్ దృష్టి లోపించి, దురభిమానం కనుపిస్తుంది

గురజాడ మాత్రం ఇందుకు భిన్నమైన పద్ధతిలో, "దేశమును ప్రేమించుమన్నా" అనే గేయంద్వారా సార్వజనీనతను ప్రబోధించారు.

మహాప్రస్థానం పీఠికలో శ్రీ చలం చెప్పినట్టు, కృష్ణశాస్త్రి బాధ లోకానికి బాధ.లోకంబాధ శ్రీశ్రీబాధ అనడంలో చాలా నిజంఉంది.

ఆంధ్రసాహిత్యంలో నవయుగానికి శ్రీ శ్రీ యుగకర్త. సాహిత్యానికి సాంఘిక ప్రయోజనం చేకూర్చిన ఘనత శ్రీ శ్రీకి దక్కుతుంది ప్రజలకు అర్థమయ్యే సులభశైలిలో కవిత్వంవ్రాయడంలో బమ్మెరపోతన వేమనలకు దీటు రాగలిగిన వారు లేనేలేరు.

సందేహంలేదు మైనభవిత్వమేసాహిత్యమనే వ్యూడల్ భావం ఒకటి మనవలను వదలిపెట్టలేదు. అయితే జాతీయ జీవనంలో వచనరచనలకు కూడా ప్రముఖస్థానం ఉంది. చాలా సమర్థతతో వచనరచనలు చేయకలిగినవారు తెలుగు దేశంలో కొందరుఉన్నారు.వారిలో శ్రీచలంఒకరు. వచనంలో చాలాప్రక్రియలు వచ్చాయి, కథలు. నవలలువ్రాస్తున్నారు. కానీ నవలా సాహిత్యంలో మనం ఇంకా చాలా వెనుకబడి ఉన్నామనే నా అభిప్రాయం. జాతిని కదలించే ఉత్తమమైన నవల తెలుగులో ఇంతవరకు రాలేదని భావిస్తాను. ఉన్నవ లక్ష్మీనారాయణగారి "మాలపల్లి" మినహా తెలుగులో సాంఘికనవల అంటూలేదు

దేశంలో అక్షరాస్యులసంఖ్య పెరగడంతో కొత్త పుస్తకాలు, రచనలు అవసరమౌతున్నాయి. సాహిత్యాన్ని ఉత్పత్తి అయితే చేస్తున్నారు కాని అందులో సాహిత్యవిలువలు పడిపోతున్నాయి. కోకొల్లలుగావస్తున్నసాంఘిక నవలలలో పాత్రల పేర్లు మార్చువేస్తే అదిజానపదగాథగాచక్కగాసరిపోతుంది. 'ప్రేమ' అనేమాటలేకుండా రెండు పేరాలు వ్రాయలేము, అనుభవజ్ఞులైన రచయితలు ఆధునిక కాలం వేస్తున్న సమస్యలను ఎలా రియాక్టు కావాలో నిర్ణయించుకోలేక రంగనుండి తప్పుకున్నారు. సాహితీ విలువల పరిజ్ఞానం లేనివారు రచనలకు పూనుకొన్నారు. దీనిఫలితంగా సాహిత్యం కృతకంగా తయారైంది. ఈ పరిస్థితి ఒక్కనాటితో మారేదికాదు. దీనిని తొలగించడం ఎలా సాధ్యమో తెలియదు. ఇప్పట్లో అలాంటి సూచనలు కూడా కనుపించడం లేదు అని అన్నారు శ్రీ గోరాశాస్త్రి.

శ్రీ బి. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

అబ్దుల్లా ఆహ్వానాలకు జమ్మూ నాయకుల నిరాకరణ?

జమ్మూ, మే 17

ప్రధాని నెహ్రూతో తిరిగి చర్చలు సరపడానికై ఢిల్లీకి వెళ్ళే ముందు సంభాషణలకు రావలసిందిగా షేక్ అబ్దుల్లా నుండి ఆహ్వానాలను పొందిన జమ్మూ నాయకులలో అధిక సంఖ్యాకుల నుండి సమాధానాలే రాలేదని తెలుస్తున్నది

ఆహ్వానాలు పొందిన వారిలో జనసంఘ్ అకాలిదళ్ ఫియస్ పి. నాయకులు ఉన్నారు

జనసంఘ్ నాయకుడు శ్రీ ప్రేమనాథ్‌డోగ్రా శ్రీనగర్‌కు అబ్దుల్లాతో సంభాషణలు జరపడానికై వెళ్ళడానికి నిరాకరించారు.

డోర్జీ హత్యకేసులో నిందితులు ముగ్గురికి మరణశిక్షల అమలు

గాంగ్‌టాక్ మే 17

భూటాన్ ప్రధాని జిగ్మే డోర్జీ హత్యలో సంబంధం ఉన్నదనే నేరంపై భూటాన్ ఉపసర్వ సైన్యాధిపతి బ్రిగేడరిచాబా సంగ్యాల్ బహాదుర్, మరి ఇద్దరు సైనికులు లెఫ్టినెంట్ కర్నల్ సంగ్యాల్ డోర్జీ, జాంబేదుల్సే అను ప్రత్యేక ట్రిబ్యునల్ విధించిన మరణశిక్షను తింపువద్ద నేడు అమలుపరచినట్టు ఇక్కడకు చేరిన వార్తలద్వారా తెలుస్తున్నది. మరికొరికి కూడా ట్రిబ్యునల్ మరణశిక్ష విధించింది.

ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు అశోక్ ఘోష్ అరెస్టు

కలకత్తా, మే 17

పశ్చిమబెంగాల్ ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి శ్రీఅశోక్‌ఘోష్‌ను రక్షణ నిబంధనల క్రింద నేడు అరెస్టు చేసారు.

బి.యస్‌సి.(అగ్రికల్చర్) పరీక్ష ఫలితాలు

HYDERABAD, May 17.

The following are the results of B.Sc. (Agriculture) I, II & III Examinations of the Osmania University held in March

B.Sc. (Agri.) I Exam.

The following have passed the examination: 1 2 3 6 7 8 9 11 12 13 14 15 17 19 22 23 24 26 27 29 30 31 33 35 37 38 49 50 56 58 63 64 68 69 75 80 81 82 83 88 89 90.

The following have completed the examination: 93 96 100 101 103 104 105.

The following have passed in the subject(s) mentioned against their Roll Nos.

4 (I, III, IV, V). 5 (I, III, IV, V, VI). 10 (I, II, III, IV, V), 16 (I, III, IV, VI), 18 (I, III, IV), 20 (I, II, IV, V, VI), 21 (I, II, IV, V, VI), 25 (I, III, IV, V, VI), 28 (I, III, IV, V, VI), 32 (I, III, IV, V), 34 (I, IV, VI), 36 (I, III, IV, V), 39 (IV), 40 (V), 42 (I, III, IV, V), 45 (I, II, III, IV), 46 (III, IV, VI), 47 (I, III, IV, V), 48 (I, II, III, IV, V), 51 (I), 52 (I, III, IV), 53 (I, III, IV, V), 54 (I, II, III, IV), 55 (I, II, III, IV VI), 57 (I, II, IV, V, VI), 59 (III, V), 60 (III, IV), 61 (III), 65 (I, III, IV, VI), 66 (III), 67 (I, II, IV, V, VI), 70 (I, III, IV, VI), 71 (I, II, III, VI), 72 (I, II, IV, VI), 73 (I, III, IV, V), 76 (I, III, IV, VI), 78 (I, II, IV, V, VI), 79 (V), 84 (I, II, IV, V, VI), 85 (I, III, IV, V, VI), 86 (I, IV), 87 (I, II, IV, V), 94 (III), 95 (V).

DETAILS OF SUBJECTS: I Agronomy, II Agricultural Botany, III Agricultural Chemistry, IV Agricultural Zoology, V Agricultural Engineering, VI Agricultural Economics.

B.Sc. (Agri.) II Exam.

The following have passed the examination: 108 110 111 120 123 124 125 126 128 129 130 131 133 134 137 138 139 140 142 143 144 145 147 148 151 152 153 154 157 159 162 184 188.

The following have completed the examination: 213 214 216 217 219 220 221.

The following have passed in the subject(s) mentioned against their Roll Nos.

107 (I, II, III, IV, V, VII). 109 (I, III, IV, V, VI, VII). 112 (II, IV, V, VI, VII), 113 (II, III, IV, V, VI). 114 (II, III, IV, V, VI), 115 (IV, V, VII), 116 (I, IV, V, VI, VII), 117 (I, II, IV, V, VII), 118 (II, III, IV, V, VI, VII), 119 (I, II, IV, V, VI, VII). 121 (I, II, III, IV, V, VI), 122 (I, III, IV, V, VI, VII), 127 (I, II, IV, V, VI, VII), 132 (I, II, IV, V, VI, VII), 135 (I, II, IV, V, VI, VII). 136 (I, II, IV, VI, VII). 141 (II, III, IV, V, VI), 146 (II, III, IV, V, VI, VII), 149 (II, IV, V, VI, VII), 150 (I, II, III, IV, V, VII), 155 (I, II, IV, V, VI, VII), 156 (V, VI), 158 (III, IV, V, VI, VII), 160 (II, III, IV, V, VII), 161 (II, III, IV, V, VI, VII), 163 (III, IV), 164 (III, IV, V), 165 (I, II, IV, V, VII), 166 (II, IV, V), 168 (III, IV, V), 170 (IV), 171 (II, III, IV, V, VII), 172 (IV, V), 173 (III, V), 175 (II, IV, V, VI, VII), 176 (I, IV, V), 177 (I, II, III, IV, V, VII), 178 (I, III, IV), 179 (I, II, III, IV), 180 I, II, III, IV, V, VII), 181 (II, III, V, VI, VII), 182 (I, II, III, IV, V), 183 (I, II, IV, V, VI), 185 (II, V, VI), 186 (II, IV, V), 187 (I, V), 189 (I, II, III, V, VI, VII), 190 (II, IV), 191 (IV, VI), 192 (IV, V), 193 (I, V, VI), 194 (I, II, III, IV, V, VII), 195 (I, II IV, V, VI, VII), 196 (I, II, IV, V, VI), 197 (VI), 199 (VII), 201 (IV), 202 (V), 203 (I, II, III, IV, V, VII), 204 (IV), 205 (III, V, VI), 206 (IV), 207 (V, VI), 210 (V).

DETAILS OF SUBJECTS: I Agronomy, II Agricultural Botany, III Agricultural Chemistry, IV Entomology, V Plant Pathology, VI Agricultural Engineering, VII Animal Husbandry.

B.Sc. (Agri.) III Exam.

Roll No. 260 K. Krishnaiah has passed in First Division.

II CLASS: 223 231 232 234 236 237 238 239 240 241 242 244 245 246 252 253 255 256 257 258 259 263 268 270 282 287 292 295 296 298 299 300 301 302 303 304 305 306.

The following have passed in the subject(s) mentioned against their Roll Nos.

224 (I, IV, VI), 226 (I, II, IV, V, VII), 227 (II, IV), 228 (I, II, III, IV, V, VI), 229 (I, II, IV, V, VI, VII), 230 (I, II, III, IV, VI), 232 (I, II, IV, V, VI, VII), 235 (II, III, IV, V, VI, VII), 243 (II, VI, VII), 247 (I, II, III, IV, VII), 248 (I, II, III, IV, V, VII), 249 (II, III, IV, V, VII), 250 (I, II, III, IV, V, VII), 251 (I, II, IV, V, VI, VII), 254 (I, II, III, V, VI, VII), 261 (II, III, IV, V, VI, VII), 264 (I, II, III, IV, V, VII), 265 (I, III, IV, V, VI, VII), 266 (I, II, III, IV, V, VII), 267 (I, II, V, VI, VII), 269 (I, II, IV, V, VII), 271 (I, II, III, IV, V, VII), 272 (II, III, IV, V, VI, VII), 273 (I, II, III, V, VII), 274 (I, II), 275 (I, II, IV), 276 (VI, VII), 277 (I, II, IV, V, VI), 278 (II, V, VII), 279 (I, II, III, V, VI, VII), 281 (I, II, III, V, VI, VII), 283 (II, III, IV, VI, VII), 284 (I, II, III, V, VI, VII), 286 (II, III), 288 (II), 289 (II, III, IV, V, VI, VII), 290 (I, II, III, V, VI, VII), 291 (VII), 293 (I, II, III, IV, V, VII), 294 (I, II, III, V, VI, VII).

DETAILS OF THE SUBJECTS: I Agronomy, II Agricultural Botany, III Agricultural Chemistry, IV Horticulture, V Animal Husbandry, VI Agricultural Economics, VII Extension/Home Science.

కార్పొరేషన్ ఎన్నికలు

(1వ పేజీ తరువాయి)

ముస్లిం వోటర్ల మనసు మార్చవచ్చనే విశ్వాసంతో పార్టీ బలాన్ని పెంపొందించడానికి మజ్లిస్ కృషి ప్రారంభించింది.

కార్పొరేషన్‌లోకల్ 94స్థానాలకూ పోటీచేసేనిమిత్తం అభ్యర్థుల జాబితాకు కాంగ్రెస్ పక్షం వారు తుది మెరుగులు దిద్దుతున్నారు.

పార్టీ విధానాలవల్ల విశ్వాసం నిజాయతీకల అభ్యర్థులనే నిలబెట్టడానికి ఆ పక్షం ఒక సూత్రావళిని రూపొందించింది. డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదులకు కాంగ్రెస్ టిక్కెట్లు లభించగలవని తెలుస్తున్నది.

నగరాన్ని మరింత ఆకర్షణీయంగా రూపొందించాలని కాంగ్రెస్ ఆకాంక్షిస్తున్నది. అధికారంలో కివస్తే పార్కులు, శిశుపంతేమ కేంద్రాలు మొదలైన వాటిని నెలకొల్పడం ద్వారా సౌకర్యాలను అధికంగా కల్పించగలమని కాంగ్రెసు తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది.

కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటు చేసిన యునైటెడ్ సిటిజన్స్ కమిటీ కూడా తన ఎన్నికల కార్యక్రమానికి తుదిమెరుగులు దిద్దుతున్నది. ఆ పక్షానికి ప్రస్తుతం కార్పొరేషన్‌లో నాలుగు స్థానాలే ఉన్నాయి. ఇంకా ఎక్కువ స్థానాలను గెలువడానికి ఇప్పుడు యత్నిస్తున్నది.

జనసంఘం కూడా 12 స్థానాలకు తమ అభ్యర్థులను పోటీ పెట్టాలని సంకల్పించింది. ఈ పక్షం నగర కార్పొరేషన్ ఎన్నికలలో ప్రవేశించడం బహుశా ఇదే తొలిసారి. రిజర్వుడు స్థానాలలో ఈ పక్షం ప్రస్తుతానికి తమ అభ్యర్థులను పోటీ పెట్టడం లేదు.

మజ్లిస్‌మాత్రం రిజర్వుడుస్థానాలలో కొన్నిటినుండి పోటీ చేస్తుంది. గత ఎన్నికలలో ఒక్క రిజర్వుడు స్థానమే మజ్లిస్‌కు దక్కింది.

సోషలిస్టుపార్టీతన అభ్యర్థుల పేర్లను రెండు లేక మూడు రోజులలో ప్రకటిస్తుందని భావిస్తున్నారు కాంగ్రెస్‌పార్టీ పక్షం తన అభ్యర్థుల జాబితాను ఈనెల 25వ తేదీన ప్రకటిస్తుంది.

గత ఎన్నికలలోనే రంగంలో ప్రవేశించిన పౌరహక్కుల సంఘం ఈ పర్యాయం కూడా రాజకీయేతర ప్రాతిపదికపై తన అభ్యర్థులను నిలబెడుతుంది. పన్ను చెల్లింపుదారుల శ్రేయస్సును పరిరక్షించడం, ఆస్తాయి పన్నును రద్దుచేయడం ఈ పక్షం ఆశయాలు గత ఎన్నికలలో ఈ పక్షానికి ఒకేక స్థానం లభించింది. ఈ పర్యాయం మాత్రం మరికొన్ని స్థానాలు లభించగలవని ఆశిస్తున్నారు.

కవాడిగూడ, బోయిగూడ నివాసుల కవర్గానికుండి కమ్యూనిస్ట్ అభివాద పక్షం పోటీ చేస్తుంది.

నామినేషన్ల సమర్పణకు ఈ నెల 27వ తేదీతో గడువు ముగుస్తుంది.

సచివాలయంలో సాంస్కృతికోత్సవాలు

హైదరాబాద్, మే 17

ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంఘ ఆధ్వర్యాన ఈ నెల 18వ తేదీనుండి 21వ తేదీవరకు సెక్రటేరియట్ ఆవరణలో సాంస్కృతికోత్సవాలు జరుగుతాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉత్సవకార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఈ ఉత్సవాల సందర్భంలో ప్రముఖుల ఉపన్యాసాలు, సంగీత, నాటక, నృత్య ప్రదర్శనాలుఏర్పాటయ్యాయి డాక్టర్ దివాకర్ల వేంకటావధాని, డాక్టర్ బి. ఆర్. శాస్త్రి, ఆంధ్రభూమి ఎడిటర్ శ్రీ గోరాశాస్త్రి, శ్రీ దువ్వూరి నరసరాజు, వరుసగా 19, 20, 21 తేదీలలో జరిగే ఉత్సవ సభలలో ప్రసంగిస్తారు. ఈ సభలకు వరుసగా శ్రీయుతులు కె. ఎస్. అనంతరామన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ (హోమ్‌మంత్రి), శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగార్ (పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి) అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రా సర్కిల్ పోస్టల్ సిబ్బంది సంఘం వార్షికోత్సవం

మహబూబ్‌నగర్, మే 17

అఖిలభారత 3వ తరగతి పోస్టల్ సిబ్బంది సంఘం, ఆంధ్రా సర్కిల్ ప్రాంచి 9వ వార్షికోత్సవం ఈ నెల 24న ఇక్కడ జరుగుతుంది. ఈ సందర్భంలో ఆ రోజు సాయంకాలం 6గంటలకు ఎం బి సి. హైస్కూల్ ఆవరణలో బహిరంగసభ జరుగుతుంది. కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య సభను ప్రారంభిస్తారు. శ్రీ ఎస్.ఎల్. నరసింహం అధ్యక్షత వహిస్తారు. శ్రీ రామిరెడ్డి స్వాగతోపన్యాసం యిస్తారు. శ్రీయుతులు కె. జి. జోస్, ఎన్.సి పేన్‌గుప్త, కె. శ్రీ రామమూర్తి, ఎ. శ్రీరాములు, టి.వి. రాఘవాచారి ఎం. ఎల్. సి. ప్రభృతులు ప్రసంగిస్తారు.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌ను సమర్థించలేదని ఇరాక్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 17

కాశ్మీర్ సమస్యపై ఇరాక్ ప్రభుత్వం తమను సమర్థిస్తున్నదనే పాకిస్తాన్ వాదనను ఇరాక్ ప్రధాని జనరల్ తాహిర్ ఎహ్యా ఖండించారు.

ఈ విషయంపై పాకిస్తాన్ పత్రికలలో వస్తున్న ప్రకటనలను ప్రధానిదృష్టికి భారత సుహృద్భావ ప్రతినిధి వర్గనాయకుడు కర్నల్ బి. హాన్. శైదీతేగా ఆయన పూర్తిగాఖండించినట్టు బాగ్దాద్ నుండి వచ్చిన వార్తల ద్వారా తెలుస్తున్నది

కాశ్మీర్ సమస్యపై ఇరాక్ ప్రభుత్వ తరఫున పాకిస్తాన్ పత్రికలు ప్రకటనలుచేయడానికి తమ బాధ్యతేమీలేదని భారత రాయబారి శ్రీ సాదిక్ అలీఖాన్ కర్నల్ శైదీ ఉభయులకూ ఆయన తెలిపినట్టు ఆ వార్తలలో పేర్కొన్నారు. ప్రధానితో ఈ నెల 14 వ తేదీన ఉభయులూ సమావేశమయ్యారు

భారత పాకిస్తాన్ రెండూ తమకు మిత్రదేశాలేకాబట్టి కాశ్మీర్ సమస్యపై ఏ పక్షాన్ని తాము సమర్థించమని ఆయన అన్నారు.

ఇటీవల భారత పాకిస్తాన్‌లను సందర్శించినప్పుడు ఇరాక్ వైఖరిని అధ్యక్షుడు ఆరిఫ్ స్పష్టీకరించారని ఆయన అన్నారు. ఆ సమస్యలు భారత, పాకిస్తాన్‌లే పరిష్కరించుకోవాలనీ, సామరస్యంగా పరిష్కరించుకోగలిగితే తమకు హర్షదాయకమనీ ఆయన అన్నారు.

భారత సుహృద్భావ ప్రతినిధివర్గానికి స్వాగతం చెపుతూ, భారతదేశంలో ముస్లింలు ముఖ్యమైన స్థానాలలో ఉండడం అరబ్ భాష అభివృద్ధి చెందడం తమకు సంతోషదాయకమని ఆయన అన్నారు.

ఇరాక్ విదేశాంగమంత్రి శ్రీ అలీ హైదర్ సులేమాన్‌తో కూడా భారత ప్రతినిధివర్గం సమావేశమైనది. పాకిస్తాన్ చేసిన ఆరోపణను పరిశీలించగలమని ఆయన అన్నారు.

ఇస్లాం మతాశయాలను అనుసరించి, పూర్వపు పాకిస్తాన్‌లోని కోటిమంది హిందువులపట్ల ఆదరణపూరితవైఖరిన్ని ప్రదర్శించడం ద్వారా భారత-పాకిస్తాన్ రెండుదేశాలలోనూపాకిస్తాన్ ప్రభుత్వం తన గౌరవాన్ని పెంపొందించుకోగలదన్న పక్షాల అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు

భారత ప్రతినిధివర్గ గౌరవార్థం ప్రముఖ నాయకుడు డాక్టర్ సమారే విందుచేశారు.

పాకిస్తాన్‌లో సుడాన్ అధ్యక్షుని పర్యటన

కరాచి, మే 16

పాకిస్తాన్‌లో సూడాన్ అధ్యక్షుడు అబేద్, మూడురోజుల అధికారపర్యటనానంతరం. ఎట్టి ప్రకటనా వెలువడదని అధికారయుతంగా నిన్నిక్కడ తెలియచేశారు.

ప్రెసిడెంట్ అబేద్ నిన్న లాహోర్‌లో గడిపారు. సైనాలో అధికార పర్యటనకై నేటిఉదయంబయలుదేరి ఆయన పెకింగు వెడతారు. ఈనెల 20వ తేదీ నుండి ఆయన ఐదురోజులపాటు భారతదేశంలో పర్యటిస్తారు.

కెనెడీహత్యదర్యాప్తులో కొత్త ఆధారాలు లభించలేదని వెల్లడి

వాషింగ్టన్ మే 17

[redacted] కెనెడీ హత్యవిచారణకు, ప్రెసిడెంట్ జాన్సన్ నియమించిన వారన్ కమిషన్‌వారు ప్రజలవిషయం తుణ్ణంగా పరిశీలిస్తున్నారని. పెద్ద పెద్ద నేరాలఆచూకీ తీయడంలో గొప్ప ప్రవీణుడుగా ప్రఖ్యాతిపొందిన జె. ఎడ్గార్ హూవర్ ప్రకటించారు.

అమెరికా కేంద్ర నేర విచారణ సంఘం (ఫెడరల్ బ్యూరోఆఫ్ ఇన్వెస్టిగేషన్) డైరెక్టర్ శ్రీ హూవర్ గురువారంనాడు ఈ విచారణ కమిషన్ ఎదుట సాక్ష్యమిచ్చారు. ప్రెసిడెంట్ కెనెడీ హత్యను గురించీ, ఆ తరువాత హంతకుడుగా ఆరోపించబడిన లీ అస్వాల్డ్ చంపబడిన ఉదంతాన్ని గురించి విచారణ జరపడానికి ఈ కమిషన్‌ను అమెరికా అధ్యక్షుడు ఏర్పాటు చేశారు

ఈ కమిషన్ వారు "మనస్ఫూర్తిగా నిజాయితీతో" కృషి చేశారని శ్రీ హూవర్ పత్రికలవారితో చెప్పారు.

కెనెడీ హత్యగురించి ఇటీవల వెలువడిన కొన్ని పుస్తకాలు వ్రాసినవారిని శ్రీ హూవర్ విమర్శించారు. "వాస్తవ పరిస్థితులతో సంబంధంలేకుండా వ్రాసిన చెత్తతప్ప అందులో ఇసుమంత నిజం లేదు" అన్నారాయన.

అటువంటివాటిలో జాపాన్ పుస్తకం గతవారంలో లండన్‌లో వెలువడినది. మాజీ కమ్యూనిస్ట్ థామస్ బుకానన్ ఇది వ్రాశారు. ప్రెసిడెంట్ కెనెడీని చంపడానికి జర

కాశ్మీర్ సమస్యపై ఇతరుల జోక్యాన్ని సహించబోము

బొంబాయి బహిరంగసభలో లాల్ బహాదుర్ శాస్త్రి పునరుద్ఘాటన

బొంబాయి, మే 17

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలి సభ్యులు వివిధమైన అభిప్రాయాలను ప్రకటించినా, ఇండియా తన పార్వభౌమాధికారం విషయంలో మాత్రం రాజీకి అంగీకరించబోదని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నిన్న ఇక్కడ ప్రకటించారు.

అంతేకాక వారిహోదా ప్రతిపత్తు లెట్లాంటివైనా బయటివారి జోక్యాన్ని కూడా ఇండియా అంగీకరించబోదని ఆయన అన్నారు.

బొంబాయిప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షతన ఏర్పాటైన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి పై విధంగా అన్నారు.

కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని, దాని స్వతంత్రతకు స్వీయ గౌరవ, విశ్వాసాలకు అనుగుణమైన పరిష్కారాన్ని అయినా ఇండియా అంగీకరించగలదని శ్రీ శాస్త్రి వివరించారు.

కాశ్మీర్ భవితవ్యంపై భారత దేశంలో మొత్తం 6 కోట్ల మంది ముస్లిముల అభిప్రాయాన్ని రిఫరెండం ద్వారా సేకరించిన పక్షంలో కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగంగానే ఉండాలని వారిలో అత్యధిక సంఖ్యాకులు ప్రకటించగలరని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఇంతవరకు అనుసరిస్తున్న విధానాలు, ప్రత్యేకించి అల్పసంఖ్యాక వర్గాలపట్ల చూపుతున్న వైఖరి దృష్ట్యా కాశ్మీర్ సమస్యపై పాక్ వాయకులతో చర్చించేనిమిత్తం షేక్ అబ్దుల్లా త్వరలో వెళ్లామన్నారని ఆయన వివరించారు.

ఇండియాలో మతకలహాలను రెచ్చగొట్టాలని కాశ్మీర్ సమస్యతో దానికి ముడిపెట్టాలన్న పట్టుదలతో పాకిస్తానే ఉన్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

బెలూచిస్తాన్ ఫఖుతిస్తాన్ ప్రజలకు స్వయం నిర్ణయాధికార హక్కును నిరాకరించి ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను ఇన్నిసంవత్సరాలుగా జైలులో నిర్బంధించిన పాకిస్తాన్, కాశ్మీర్ విషయంలో మాత్రం వేడా మాత్రాన్ని వల్లించడం అంటే స్వయం నిర్ణయాధికారహక్కును అవహేళన చేయడమేనని శ్రీ శాస్త్రి అన్నారు.

సిబ్బంది కోర్కెలపట్ల ఆంధ్రాబ్యాంక్ యజమానుల వైఖరి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 16

ఆంధ్రాబ్యాంకు ఉద్యోగుల సంఘం నుండి ఆఫీసర్ల సంఘం వేరుపడికేవన్న, ఆఫీసర్ల సంఘం కోర్కెలను బ్యాంకు యజమానులు పరిశీలించబోరని ఆంధ్రాబ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ టి.ఆర్. భగవత్ వేడు ఇక్కడ చెప్పారు.

ఆఫీసర్ల సంఘం, సమ్మె నోటీసును ఉపసంహరించు కోవలెనని కూడా ఆయన చెప్పారు.

తమ కోర్కెలను అంగీకరించనిదే ఈ నెల 19 వ తేదీనుండి సమ్మె చేయగలమని ఆఫీసర్ల సంఘం బ్యాంకు యజమానులకు నోటీసు ఇచ్చింది.

నాగా విద్రోహులతో ఘర్షణలో ఇద్దరు సైనికుల మరణం

కోహిమా, మే 17

నోవజన్, కాకజన్‌ల మధ్య, రంగావది ఒడ్డున విన్న నాగా విద్రోహులతో జరిగిన సంఘర్షణలో ఇద్దరు సరిహద్దు రక్షణ సిబ్బంది మృత్యువు, పారశాఖకు చెందిన ఒక ఉద్యోగి మరణించారు.

అస్సాం పోలీసుదళానికి చెందిన మరి వలుగురు గాయపడ్డట్టు ఇక్కడకు చేరిన వర్తమానం ద్వారా తెలుస్తున్నది.

సి. బి. గుప్తా ఎన్నికపై కామరాజ్‌కు ఫిర్యాదు

బొంబాయి, మే 19

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడుగా శ్రీ సి. బి. గుప్తా ఎన్నికను సవాల్ చేస్తూ తిరుగుబాటుదారులు విన్న కాంగ్రెస్ అధ్యక్షునికి ఫిర్యాదు చేశారు.

యు.పి.సి.సి. అధ్యక్షతకై ఇటీవల జరిగిన ఎన్నికలలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుప్తా శ్రీ కమలాపతి త్రిపాఠిని 7 వోట్లతో ఓడించారు. ఫిర్యాదు పత్రంపై తిరుగుబాటువర్గ నాయకుడు శ్రీ పాచ్. యన్. బహుగుణ సంతకం చేశారు.

పి. సి. సి. సభ్యులుగా ఉండడానికి ఏ.ఐ.సి.సి నిర్దేశించిన అదేశాలను తోసి రాజని మైనారిటిని మెజారిటీగా మార్చారని తిరుగుబాటుదారులు ఆరోపించారు.

ఎన్నికల నిర్వహణకై ఏ. ఐ. సి. సి విధించిన నియమాల దృష్ట్యా ఈ వ్యవహారాన్ని పరిష్కరించాలని తిరుగుబాటుదారులు శ్రీ కామరాజ్‌కు, శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రికి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర గృహనిర్మాణ శాఖలో విజిలెన్స్ యూనిట్ ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 17

నిర్మాణ కార్యకలాపాలు, గృహ నిర్మాణ కేంద్ర మంత్రిత్వ శాఖ అవినీతి నిర్మూలనకు, నివారణకు పటిష్టమైన చర్యలు గైకొనే నిమిత్తం ఈమంత్రిత్వ శాఖలోని వివిధవిభాగాలపరిశీలనకై ఒక విజిలెన్స్ యూనిట్‌ను నెలకొల్పదలచినట్టు తెలుస్తూంది.

విజిలెన్స్ శాఖకు సంయుక్త కార్యదర్శివాయకత్వం వహిస్తారు. ఈశాఖలో స్పెషల్ పోలీసు శాఖ ప్రతినిధి, పూర్తి కాలాన్ని ఈ కార్యకలాపాలకు వినియోగించే ఒక న్యాయశాఖాధికారి ఉంటారు.

గృహ నిర్మాణ శాఖ కేంద్ర మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా సంతానం కమిటి చేసిన ప్రయోజనాత్మకమైన సూచనలను తనమంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నట్టు హోమ్ మంత్రికి తెలిపినట్టు భావించబడుతుంది. మంత్రిత్వశాఖలోని కార్యాలయాలకు సంబంధించినంతవరకు పై సూచనలను అమలుపరచదలచినట్టు తెలుస్తుంది. సంతానం కమిటి సూచనను పురస్కరించుకొని చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్ సంస్థను కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు మార్చాలని మంత్రిత్వశాఖ యిదివరకే నిర్ణయించింది. కేంద్ర వర్క్స్ శాఖ నిర్వహించే కార్యకలాపాలపై పైసంస్థ సాంకేతిక ఆడిట్‌ను నిర్వహిస్తుంది.

ఆదిలాబాద్ జిల్లాలోని రామకృష్ణాపూర్ శిబిరంలో తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులకు శ్రీమతి రాజమణి వస్త్రాలను పంచిపెట్టినప్పటి దృశ్యం. దిగువ చిత్రంలో శరణార్థులలో కొందరిని చూడవచ్చు



గిడ్డంగులలోని నిల్వల హామీపై బ్యాంకుల రుణాలు

దక్షిణ రాష్ట్రాల అధికారుల సమావేశంలో చర్చ

బెంగుళూరు, మే 18

గిడ్డంగి రసీదులపై బ్యాంకులు అడ్వాన్సులియిచ్చే పద్ధతిపైన ఇక్కడ రెండురోజులపాటు జరిగిన దక్షిణ రాష్ట్ర గిడ్డంగి సంస్థల అధ్యక్షుల, మేనేజింగ్ డైరెక్టర్ల సమావేశంలో చర్చించారు. మొన్నటిరోజున సమాప్తమైన ఈ సభలో పెక్కు సమస్యలను గురించి చర్చించారు.

రిజర్వుబ్యాంకు విధించిన నిర్బంధములకు కారణం, వర్తకులు విశేష లాభములు పొందగోరి గిడ్డంగులలో ఆహార ధాన్యములను నిలవచేయటమేనని నిర్ణయించారు. గిడ్డంగులలో సరుకును నిలవ చేయటవలనవే మార్కెట్‌లో వాటి ధరలు పెరుగుతున్నవని నిర్ణయించారు.

కాని అరుపుకంట్రోలునుండి గిడ్డంగి రసీదులను మినహాయించటానికి రిజర్వు బ్యాంకును కోరాలని నిర్ణయించారు.

సహకారసంస్థలకు వడ్డీ వందర్శంలో సమకూర్చే సౌకర్యాలను గిడ్డంగి రసీదులపైన ఇచ్చే అడ్వాన్సులకు కూడా వర్తింపచేయాలని కోరారు. బ్యాంకులలో వడ్డీరేట్లలో వ్యత్యాసం ఉన్నందువల్ల ఒకేరేటు వడ్డీని అన్ని బ్యాంకులు అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో చర్చించిన ఇతర విషయాలలో గిడ్డంగి కార్పొరేషన్ సంస్థ సరుకులను నిలవచేయటానికి కలిగించే సౌకర్యములను వినియోగించుకోవలసిన అగత్యం కూడా పునరుద్ఘాటించారు. ఈ సౌకర్యాలను ప్రభుత్వానికి చెందిన ఇతర శాఖలు కూడా వినియోగించుకోవాలనికోరారు. కో-ఆపరేటివు బ్యాంకులు కూడా గిడ్డంగి రసీదులను స్వీకరించేటట్టు చేయటానికి కృషిచేయాలనిసూచించారు.

విద్యా సౌకర్యాలపై డైరెక్టరీ ప్రచురణ

న్యూఢిల్లీ, మే 18

భారత దేశంలోనూ, విదేశాలలోనూ సమకూడే విద్యా సౌకర్యాలను వివరిస్తూ విద్యా మంత్రిత్వ శాఖ విద్యా దర్శిని సౌకర్యాన్ని ప్రచురించి, యిటువంటి పుస్తక విషయంలో ఎంతో కాలంగా యేర్పడివున్న అవసరాన్ని తీర్చింది. ఈ పుస్తకం మూడు నెలకొకసారి ప్రచురించబడుతుంది. ఈ పుస్తకం యొక్క రెండో సంచిక యిప్పుడు ప్రచురించబడింది. భారత దేశంలోనూ, విదేశాలలోనూ అభ్యసనకోర్సులను గూర్చిన సమాచారం, వీటికి గాను ప్రభుత్వం అనుమతించిన విదేశ మారకాన్ని గురించిన వివరాలు మొదలైనవి. ఈ సంచికలో యివ్వబడినాయి.

ఉన్నత విద్యా సౌకర్యాలను గురించి విద్యా సంస్థలు, విద్యార్థులు, అధ్యాపకులు, అడిగిన ప్రశ్నలకు సమాధానాలను గూడా ఈ సంచికలో ప్రచురించారు. ఈ పుస్తకంలో ప్రత్యేక విభాగంలో వీటిని పొందుపరచారు.

వెలలేని పుస్తకం యిది. విద్యార్థుల సమాచార కేంద్రాలు, విశ్వవిద్యాలయాలలో ఈ పుస్తకం లభ్యమవుతుంది. ఉన్నత విద్యాసంస్థలు, అక్కడ జీవిత పరిస్థితులు, స్కాలర్ షిప్పులు, ఫెలోషిప్పులు, మొదలైన వాటిని గురించి సమాచారం కోరేవారికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుంది.

ట్రైనుక్రింద పడి వృద్ధమహిళ దుర్మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

భువనగిరి, మే 17

ఈ నెల 14 న హైదరాబాద్ నుండి విజయవాడకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ ట్రైను క్రిందపడి ఒక 60వళ్ళ వృద్ధమహిళ మరణించింది. ఆమె గేటు దాటుతూ వుండగా ఎక్స్‌ప్రెస్ ట్రైను రావడంతో ఈ దుస్సంఘటన జరిగింది.

భారతీయ సంస్కృతి

(2వ పేజీ తరువాయి)

కాలసముద్రంలో కరిగిపోయే శ్రవ్య దళనంతటినీ వెంటనే భద్రపరచాలి.

(4) అమూల్యమైన శాసనపత్ర గ్రంథాలనూ, అతి చిన్నసైజు చిత్రాలనూ, తదితర లిఖితకళనూ భద్రపరచడానికి మైక్రోఫిల్ముయూనిట్లను ఏర్పరచాలి.

(5) శాస్త్రీయవృత్తాలూ, జానపద నాట్యాలూ, ఆటవిక సాంప్రదాయాలూ ఆచార వ్యవహారాలూ, అంతరించిపోతున్న పండుగలూ, పబ్బాలూ మొదలైవి వాటిని శాశ్వతంగా భద్రపరచడానికి చలనచిత్రాలూ, ఛాయాచిత్రాలూ అవసరం. కొంతమందిదృష్టులకు, కొన్ని సంస్థలకు సహాయంచేసి ఈ సామాజిక కళారూపాలను భద్రపరచాలి.

(6) ఘనమైన కళాఖండాలనూ, అమూల్యమైన గ్రంథాలనూ పంరక్షించడానికి మ్యూజియంలలో, గ్రంథాలయాలలో ఎయిర్ కండిషన్ గదులు ఏర్పాటు చేయాలి.

ప్రాచీన సంస్కృతి విస్మృతం కాకుండా భద్రపరచడానికి, ఈవిధమైన సూచనలతోపాటు ఈ సంస్కృతి కొనసాగడానికి, నూతన కళాఖండాల సృష్టికి అనువైన యితర సూచనలను కూడ శ్రీ ఐసెన్‌బర్గు చేశారు. వీటన్నింటికి విదేశీ సహకారం అవసరం. మన భారతప్రభుత్వం అదనమైన అప్పులు చేయనక్కరలేకుండా ఇతరదేశాలలో ముఖ్యంగా అమెరికాలోని ప్రైవేటు సంస్థల ఆర్థిక సహాయాన్నర్థిస్తే శ్రీ ఐసెన్‌బర్గు ఈ పథకాన్ని గావించాడు.

ఈయన పథకాన్ని శ్రీమతి ఇందిరా గాంధీ కొనియాడారు. "భారతదేశంలోని సాంస్కృతిక విషయాల సంరక్షణలో, సారథ్యంలో ఆమాటకొస్తే నూతనాభిమానాన్ని రేకెత్తించడంలో వున్న ప్రాముఖ్యాన్ని మీరు చక్కగా నొక్కి వక్కాణించారు. అయితే దురదృష్టవశాత్తూ వివిధ ప్రజోపయోగ ప్రణాళికలవల్ల, ఆర్థిక విలువలు పరిమితం కావడంవల్ల వీటికి ధనం సంపాదించడం దుర్లభం. మంచి పథకాలు సహాయం లభిస్తే దానికి సహజంగా స్వాగతం చెప్తాం. అది స్థానిక అవసరాలను తీర్చాలి" అని ఆమె శ్లాఘించారు. "మీ దృక్పథాన్ని నేను మెచ్చుకొంటున్నాను. దానిలో అంతర్జాతీయకత్వం ఎక్కువగా ఎవరూ ఏకీభవించరు అని మన ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ గారు తెలియజేశారు.

కాశ్మీర్ రాష్ట్రం వదర్-ఇ-రియాసత్ డాక్టర్ కరన్‌సింగు ఇలాగ్రాశారు "మీ పథకంలో రూపొందించిన అభియాలు చాలా విలువైనవని నేను భావిస్తున్నాను. శ్రద్ధగా కొనసాగిస్తే అవి మన సాంస్కృతిక వారసత్వాన్ని రక్షించడానికి, సమృద్ధి పరచడానికి ముఖ్యంగా తోడ్పడతాయి."

వారి వారి వ్యక్తిగత హోదాలలో పలువురు ఈ పథకాన్ని శ్లాఘించారు. వివిధ విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లూ, ఆర్కియాలజీ డైరెక్టరు జనరలూ, కవులూ చిత్రకారులూ, విమర్శకులూ, వస్త్రకళా సంపాదకులూ, ఈ పథకంపై తమ అభిప్రాయాలను శ్రీ ఐసెన్‌బర్గుకు సంపించారు. వాటన్నింటినీ క్రోడీకరించి అయన "పనులు-పరవశాళం" అనే ఒక చిన్న పొత్తాన్ని ఇంగ్లీషులో ప్రకటించారు.

ఈయన పథకాన్ని మన దేశంలో నున్న అత్యంత ప్రాచీనసంస్థ "అఖిల భారత బంగసాహిత్య పరిషత్" ఏకగ్రీవంగా ఆమోదించి గత డిసెంబరు కాందిషుర్‌లో జరిగిన 39 వ వార్షిక సమావేశంలో ఒకతీర్మానాన్ని ప్రకటించింది.

మన ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ కార్యనిర్వాహకవర్గం ఇదివరి నెలలో సమావేశమైనప్పుడు శ్రీ ఐసెన్‌బర్గు పథకాన్ని ఆమోదించి ఒకతీర్మానం ప్రకటించింది. కేంద్ర లలితకళా అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ మొదలైన సంస్థలనుండి వచ్చాలుసుదు ప్రతినిధులు పాల్గొన్న ఒక సమావేశంలో "ఇండియా ఇంటర్ సెషనల్ సెంటర్" అనే సంస్థకూడా ఈ పథకాన్ని ఆమోదించింది.

భారతదేశంలో ఈ విధమైన పథకానికి ఆమోదం లభించిన ఈ పథకాన్ని అమెరికా దేశంలో యెలాస్టికరించారో తెలుసుకోవడం అవసరమే. అక్కడి మిత్రులు ఈ పథకాన్ని ఆమోదించినా ఒక ముఖ్యమైన ప్రశ్న వేళ్లవేళాయి.

అరోరమారమి పర్యజనామోదంతో ఎవరైనా అడిగే మొదటిప్రశ్న యేమిటంటే, భారతీయ దృక్పథంనుండి యీ పథకం యింత అత్యంతావశ్యకమైతే అమెరికన్లచే సహాయం చేయమని మీరెందుకు ప్రార్థిస్తున్నారు. వాస్తవానికి భారతదేశంలో ఎంతో ధనసంపదకూడా వుంది. జాతాలు, విగ్రహాలు మొదలైన వాళ్ళుగాని, అటువంటి శ్రీమంతులు, ఇంకో పదివన్నెండుమంది గాని ఈ పథకాన్ని ఎందుకు విరచించలేదు? భారతీయులకు కూడా ఈ విషయంలో శ్రద్ధ వుందని తెలిస్తే అమెరికన్లు కూడా ముందు కొచ్చే అవకాశ ముంటుంది."

ఇక్కడి శ్రీమంతులు ఏ విధంగా మన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతున్నారన్న ఈ ప్రశ్న చాలా సమంజసమైనదే. మనదేశంలోని ఔదార్యవంతులు ఏందరెందరో సాంస్కృతిక కార్యక్రమాలకు విరాళాలిస్తున్నారు. కానీ ఆ సంగతులకు విపుల ప్రచారం లేదు. నిస్సందేహంగా భారతీయులం మన సంస్కృతిని కాపాడుకోవేందుకు పాటుపడుతున్నాం. అయితే వ్యక్తిగతంగా ఇక్కడ ధనికులు చేస్తున్న సాంస్కృతిక సేవను వివరంగా ఇతరులకు తెల్పవలసిన అవసరముంది.

మనభారతదేశంలోనూ, ముఖ్యంగా మన ఆంధ్రదేశంలోనూ వ్యక్తులు యే పేటా ఇస్తున్న మొత్తాల వివరాలూ, స్థాపించి పరిరక్షణసంస్థల పంగతులూ, వాటి కార్యక్రమాలూ, ఒక చోట క్రోడీకరించవలసిన అవసరం ఉంది. ఈ సమాచారాలను శ్రీ ఐసెన్‌బర్గు సేకరించాలని కృషిచేస్తున్నాడు. ఇది ఎంత సత్వరం జరిగితే అంత మంచిది. మన సాంస్కృతిక సంరక్షణకు వ్యక్తులూ, సంస్థలూ పెచ్చిస్తున్న మొత్తాల వివరాలూ, నివేదికలూ, దయచేసి సాంస్కృతిక అభిమానులు ఆయనకు అందజేస్తే ఆయన ఎంతో సంతోషిస్తాడు.

శ్రీ ఐసెన్‌బర్గు మన సంస్కృతిని అభిమానించి దాని పరిరక్షణ నిమిత్తం తన ధనాన్ని, కాలాన్ని వినియోగించి ఇంత సేవ తన వ్యక్తిగత హోదాలో చేస్తున్నందుకు ఆయన ఆశించే వివరాలను ఆయనకు అందజేయడం మన కనీసపు కర్తవ్యం. కాబట్టి ఆంధ్రదేశంలోని సహృదయులనందరినీ ఈ విషయంలో సహకరించమని ప్రార్థిస్తున్నాను.

సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే వ్యక్తులూ, సంస్థలూ, వాళ్ళ వాళ్ళ చరిత్రలూ వివేదికలూ మొదలైన వాటివి ఈ వ్యాసకర్త పేరు పంపిస్తే అతడు శ్రీ ఐసెన్ బర్గుకు అందజేస్తాడు.

సాధ్యమైనంత త్వరలో సహృదయులు ఈ సమాచారాన్ని అందజేసి సాయపడగలరని ఆశాంక్షిస్తున్నాను:

ఆరుద్ర నెం. 1
శివప్రకాశ్ ముదలి విధి
టి. నగర్, మదరాస్-17

ట్రాక్టర్ల దిగుమతికి విదేశ మారక ద్రవ్యం కేటాయింపు

న్యూఢిల్లీ, మే 18

ఆడవులను సాగులోకి తీసుకురావడానికి వినియోగించేందుకు ట్రాక్టర్లను దిగుమతి చేసుకోవడానికి, 80 లక్షల రూపాయల, విదేశీ మారకాన్ని కేటాయించడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ అంగీకరించింది.

అమెరికా సహాయంమీద, యుగోస్లావియా వాణిజ్య పథకం నుండి, యీ మొత్తాన్ని కేటాయిస్తారు.

శరణార్థులకు పునరావాసం కల్పించడానికి ఉద్దేశించబడిన అనేక పథకాలు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయి.

శరణార్థులకు మరో 40వేల ఎకరాల భూమి అప్పగించేటట్టు చూడటానికిగాను దండకారణ్య కార్యక్రమాన్ని విస్తరించనున్నారు.

మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు శరణార్థుల పనికై మరో 90 వేల ఎకరాల భూమిని ప్రత్యేకించి, కేటాయించాయి.

ఈ కార్యక్రమాలకు సమారు 16వ ట్రాక్టర్లు అవసరం కాగలవని అంచనా వేశారు.

కామరాజ్‌కు మహారాష్ట్ర పి.సి.సి. విందు

బొంబాయి, మే 16

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ గౌరవార్థం మహారాష్ట్ర పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వసంతరావు పాటిల్ నిన్నరాత్రి ఇక్కడ విందు చేసారు.

మహారాష్ట్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రభావ కార్యాలయం ఉన్న తిలక్ భవనంలో జరిగిన విందుకు శ్రీమతి ఇందిరా గాంధీ, మహారాష్ట్రమంత్రులు, పి సి సి అధ్యక్షులు, ఎ. ఐ. సి. సి. డెలిగేట్లలో సహా 500మంది అతిథులు హాజరైనారు.

మహారాష్ట్ర – మైసూరు సరిహద్దు వివాదాన్ని కాంగ్రెస్ పాయకుల దృష్టికి కొని వచ్చే ఉద్దేశంతో ఇక్కడ రెండు రోజులుగా నిరాహార దీక్ష సాగిస్తున్న మహారాష్ట్ర ఏకీకరణ సమితి పక్షాగ్రగాములు వందమంది కూడా మహారాష్ట్ర పి. పి. సి. ఆహ్వానంపై విందులో పాల్గొన్నారు.

జూన్‌లో పి. యస్. పి. సోషలిస్టుపార్టీల ఏకీకరణ

మధు లిమాయె వివరణ

ఇండోర్, మే 17

ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టు పార్టీల ఏకీకరణ జూన్ మాసమధ్యంతో పూర్తియౌతుందనిసోషలిస్టునాయకుడు శ్రీ మధులిమాయె నేడు ఇక్కడ ప్రకటించారు.

14 మంది ప్రజాసోషలిస్టుపార్టీప్రతినిధులు, 11 మంది సోషలిస్టు పార్టీ ప్రతినిధులు గత అక్టోబర్ జాతీయమండలి జాబితా ఆనమయంలో లింగాయిలోగాని లేక ఢిల్లీలోగాని, సమావేశమై మాతన పార్టీ పేరును, పతాకమును, ఎన్నికల చిహ్నమును నిర్ణయిస్తున్నారు.

శ్రీ లిమాయే ఇండోర్ ప్రెస్ క్లబ్‌లో ఉపన్యసిస్తూ ఇంకా యిలా చెప్పారు.

ఉభయపార్టీల ఏకీకరణకు అంగీకరించిన నాయకులు, పార్టీ కార్యకర్తలు, కమిటి సమావేశానికి తమ ప్రతినిధులను పంపుతారు.

జనాభా మార్పిడికి సత్వర చర్యలు

హిందూ మహాసభ ప్రకటన

బులాపూర్, మే 17 (పి.టి.ఐ.)

భారత్, పాకిస్తాన్ దేశాలమధ్య తక్షణ జనాభా మార్పిడి జరగడానికి ఆగస్టు 15వ తేదీలోగా భారతప్రభుత్వం చర్యలు తీసుకొనకపోతే ఈసందర్భంలో దేశవ్యాప్తంగా బత్తిడి తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడ గలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ అఖిల భారత హిందూ మహాసభ కేంద్రప్రభుత్వానికి నివ్వని ఒక హెచ్చరిక చేసింది.

అఖిల భారత హిందూ మహాసభ ఇక్కడ జరిగిన బహిరంగసమావేశంలో ఆమోదించిన తీర్మానం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య పరస్పర జనాభా మార్పిడి విషయంలో మహాసభ ప్రభుత్వాన్ని సేకరించగలదని, పాకిస్తాన్‌లోని హిందువుల భవితవ్యాన్ని ఒక పార్టీ సమస్యగా కాకుండా ఒక జాతి విషయంగా పరిగణించి, ఈకార్యక్రమాన్ని నిర్వహించ నంకల్పించినట్టు పేర్కొన్నది.

జనాభా పరస్పర మార్పిడి పంథుటన పేరిట ఒక సంస్థను మహాసభ ఏర్పాటు చేయనిశ్చయిస్తూ పార్టీ వ్యవహారాలలో నిమిత్తం లేకుండా దీనిలో చేరవలసిందని దేశంలోని వివిధ జిల్లాలకు చెందిన దేశభక్తిపరులకు విజ్ఞప్తిచేసింది.

ఆగస్టు 15వ తేదీలోగా దేశవ్యాప్తంగా విధిరకాల ఉద్యమాలను నిర్వహించడానికి మహాసభ నిశ్చయించినట్టు తీర్మానం తెలిపింది.

అట్టి మేటి గడువు తీరిన మీదట కార్యావరణ నిమిత్తం చాలంచేర్పమీకరణ కార్యక్రమాన్నికూడా అమలుకు తీసుకొంటుంది.

కమలాపురానికి చర్మ పరిశ్రమ కేంద్రం

(ఆంధ్రభూమి విలేకరి)

కమలాపురం, మే 17

స్థానిక హరిజన కాలనీలో ఒక చర్మ పరిశ్రమ కేంద్రాన్ని నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కేంద్రానికి ప్రభుత్వం అప్పుడే 12 వేల రూపాయలు మంజూరు చేసింది.

6వ సంయుక్త వారం

సాగర్-హైద్రాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్ తప్పకచూడండి,

బి.ఏ.యస్.వారి

మైరావణ

నిర్మాత:దర్శకుడు.బి.ఏ.సుబ్బారావు

సంగీతం:యస్.రాజేశ్వరరావు

శ్రీవిజయా

రోజులలో ఆటలు: 2-45, 6-15, 9-30

బంధువులు, స్నేహితులు, అంజలి, సినీ సంస్థ, హైదరాబాద్

32వ వారం!

జంటనగరాలలో సూపర్ హిట్ సినిమా అఖండ విజయం చిత్రం!

మూగమనసులు

నిర్మాత: కీ.శే. సుబ్బారావు

దర్శకత్వం: కీ.శే. సి.పుల్లయ్య

చిత్రం మొదటనుండి చూడండి!

సరస్వతిలో రోజులు: 2-30, 6-15, 9-30

అంజలిలో 2 ఆటలు: 6-15, 9-30

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal, I.M.E. Editor: Gora Sastry.

నవ్యాంధ్ర నిర్మాత శ్రీ సంజీవరెడ్డి

(2వ పేజీ తరువాయి)

పుట్టింది చిరస్మరించుకున్న సంఘటన భారతదేశానికి కాకుండా. 1960లో భారతదేశం కాంగ్రెస్‌ను అధ్యక్షపదవి స్వీకరించుటకై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని సైతం త్యజించటం పాలనాధ్యవిషయంకాదు.

వీటన్నింటినీ మించి ఈమధ్య 1964 ఫిబ్రవరి నెలలో తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చిన సంఘటన మనదేశ రాజకీయ చరిత్రలోనే నిరుపమానము, పితృవాక్పరిపాలనకై శ్రీ రామచంద్రుడు తన రాజ్యాన్ని పరిత్యజించిన సంఘటన మనము రామాయణంలో చదివినాము కాని, శ్రీ సంజీవరెడ్డిగారు ఎవ్వరూ కోరకుండా, మిత్రులు, పెద్దలు నివారించినా తన ఆత్మ ప్రబోధమును పాటించి తన ముఖ్యమంత్రి పదవిని వదలితీరు ప్రపంచ రాజకీయ చరిత్రలోనే సాటిలేనిది. మంత్రి పదవులకై సానా అగర్ధాట్లుపడే ఈ రోజుల్లో తమ పార్టీలోని అత్యధిక సంఖ్యాకులు అవిశ్వాసము ప్రకటించినా ముఖ్యమంత్రి పదవిని నిలుపుకొనుటకై పార్టీకులాడే కాలంలో పెద్దలు రాజీనామా చేయమని పలహారించినా, తనపై అనేక అవిధి పేరారోపణలు వచ్చినా లెక్కచేయక మంత్రి పదవిపట్టుకొని వెనుగులాడే ఈ యుగంలో ముఖ్యమంత్రి పదవినే, ఏ కారణంలేకుండా తృణప్రాయంగా వదలివేయటం నిజంగా ఒక చరిత్రాత్మకమైన సంఘటన. కాంగ్రెసు మహా సంస్థలో మరియు ప్రజాస్వామ్యంలో విత్సంప్రదాయాలను, ఉన్నతాశయాలను నెలకొల్పాలనే సత్సంకల్పంతో శ్రీ సంజీవరెడ్డిగారు చేసిన త్యాగాలు రాజకీయ మహానాయకులకు ఆదర్శనీయము మరియు అనుకరణీయము.

శ్రీ సంజీవరెడ్డిగారువదవిలోనున్నా, లేకపోయినాకూడా ఆంధ్రులహృదయాలలో మాత్రం స్థిరంగా నాటుకొని పోయారు. ఆంధ్రదేశ చరిత్రలో శ్రీ సంజీవరెడ్డిగారి పేరు ఆంధ్రుల అభిమాన పక్షపాత నాయకుడుగా శాశ్వతంగానిలచిపోతుంది. ఈ నాడు దేశంలోయున్న కాంగ్రెసు అగ్రనాయకులలో బహుకొద్దిమందిలో మాత్రమే దేశ నాయకత్వానికి కావలసిన నాయకత్వ లక్షణాలు వున్నవి. ఆ కొద్ది మందిలో శ్రీ సంజీవరెడ్డిగారు ఒకరు కావటంవల్ల వారిని గురుతర బాధ్యతలతో కూడుకొన్న మహోజ్వల భవిష్యత్తు అతిత్వరలోనే ఆహ్వానించి వారి నాయకత్వాన్ని దేశం సద్వినియోగ పరచుకొనగలదని ప్రగాఢంగా విశ్వసించుచున్నాను.

భారత జాతికి తగువిధంగా సేవ చేయటకు కావలసిన శక్తిసామర్థ్యాలను, అవకాశములు మరియు ఆయురారోగ్యములు శ్రీ సంజీవరెడ్డిగారికి ప్రసాదించవలసినదిగా వారి జన్మదినోత్సవ సందర్భంలో ఆ భగవంతుని ప్రార్థించుచున్నాను.

ఆకాశవాణి

బుధవారం 20-5-1964

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 కె.ఆర్. సుబ్రహ్మణ్య 7-45జ్యోత్స్నా పద్యేషు ఖయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 బృందగానం 8-30 లలితా పంచపదమ్ 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30కార్మికులకార్యక్రమము (విజయవాడ నుండిరిలే) 1-00మహిళా సమాజం స్త్రీలకార్యక్రం 1-30 చోటే ఖాన్; తర్జా 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదులి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15ప్రస్తుతాంశం 6-20 కన్నడ శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 ఆదాన్ ప్రదాన్ 7-30 హైదర